ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Offices: Three Lines—72126

Regd. No. H/SD-6.

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-80	5-00	5-70
మూడు నెలలకు	12-85	15-00	17-10
అర్ధ సంవత్సరానికి	25-70	30-00	34-20
సంవత్సరానికి	51-35	60-00	68-40

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్ 240 సెం. మీ. వరకు సెం. మీ.	రు 4.40
కంట్రాక్టు 250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ డెంధర్లు, కోర్టు నోటీసులు	5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.	4.40
ప్యానల్స్, క్యాబినెట్	33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు	27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 14 సంచిక 231 • సికిందరాబాద్ 29—5—1974 బుధవారం • 4 పేజీలు : 14 పైసలు

సమ్మె విరమించి సిబ్బంది పనిలోచేరగా ఫెర్నాండెజ్ ప్రభృతుల విడుదల

చర్చల పునఃప్రారంభానికై ప్రభుత్వానికి ప్రియగుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 28 (పి టి ఐ)

20 రోజులపాటు సాగిన రైల్వే సమ్మె నేడు ఉదయం విరమించి సిబ్బంది పనిలో చేరగా, అంతరంగిక భద్రతా చట్టం క్రింద డిటెన్షన్‌లో ఉంచిన జాతీయ సమన్వయసమితి కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌తో సహా పలువురు ఉద్యోగులసంఘ నాయకులను ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

సమ్మెవల్ల రైల్వే కార్యకలాపాలు దెబ్బతిన్న కొన్ని రంగాలలో సిబ్బంది హాజరీ నేడు బాలాన్సుకు పెరుగుతోందని

గత నెల 27న రద్దుచేసిన దూర ప్రాంతాల మధ్య ప్రయాణం చేసే ప్రయాణికుల రిజర్వేషన్లలో అధికభాగం పునరుద్ధరింపబడినట్లు రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

తుగ్లకాబాద్ సరుకులు రవాణాను, పది పదిహేను రోజులలో పక్కనబడగలమని రైల్వే అధికారవర్గం వారు ఆశిస్తున్నారు

జైళ్లనుండి 1500 మంది విడుదల

రైల్వేసమ్మె సందర్భంలో అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టు చేసిన బాధితులందరినీ విడుదల చేయవలసిందన్న కేంద్ర అధికారుల తీర్మానాల మేరకు ఆదివారం ఫెర్నాండెజ్ ఇతరులు మరి 23మంది విడుదల అయినారు.

జైలులోని అడుగుడు కార్యాచరణ సమితి సభ్యులలో నలుగురు శ్రీయుతులు జి పి దొడ్డి, హెచ్ ఎస్, దొడ్డి, ఎస్. ఎస్ రంగూ, శ్రీ ఫెర్నాండెజ్‌లను అంతరంగిక భద్రతా చట్టం క్రింద డిటెన్షన్‌లో ఉంచారు.

మిగిలిన ఇద్దరు కార్యాచరణ సమితి సభ్యులు శ్రీమతి పార్వతీకృష్ణన్, శ్రీ కృష్ణలను దేశ రక్షణ చట్టం క్రింద నిర్బంధంలో ఉంచినందున నేడువిడుదల ఉత్తర్వు వారికి వర్తించలేదు.

సమ్మె ముగిసినట్టు ప్రియగుప్త లేఖ

సమ్మె ముగిసినట్టుగా అఖిల భారత రైల్వే పనివారి సమాఖ్య ఎ. ఐ ఆర్. ఎఫ్ తరఫున ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్త లాంఛన ప్రాయంగా రైల్వే బోర్డుకు నేడు తెలియ పరిచారు.

అపరిష్కృతంగా ఉన్న రైల్వేసిబ్బంది సమస్యలపై సంప్రదింపులు వెంటనే ప్రారంభించాలని, సమ్మె సందర్భంలో అరెస్టుచేసిన వారందరినీ విడుదల చేయాలని, సస్పెండ్ చేసిన, బర్తరఫ్ చేసిన వారందరిని వెంటనే తిరిగి పనిలో చేర్చుకోవాలని శ్రీ ప్రియగుప్త తన లేఖలో కోరారు.

"పనిలో చేర్చుకోవడం బోర్డు నిర్ణయించే సమస్య"

అలాంటి ఉద్యోగులను తిరిగి పనిలో చేర్చుకోవడమనేది రైల్వే బోర్డు నిర్ణయించవలసిన విధాన సంబంధమైన సమస్య అని రైల్వేల అధికార ప్రతినిధి పేర్కొన్నారు

పూర్వస్థాయి నెలకొనడానికి మరికొన్నాళ్ళు పట్టే సూచన

కొంకాయి సబర్బన్ సెక్షన్ సమ్మెవల్ల దెబ్బతినకపోతలు కుంటుపడిన ప్రాంతాలలో పూర్వపుస్థాయి నెలకొనడానికి కొంత

(మిగతా 2వ పేజీలో)

మరాఠ్వాడా ఉద్యమం పునః ప్రారంభం: బీడ్‌లో కర్ఫ్యూ

ఔరంగాబాద్, మే 28 (పి టి ఐ)

మరాఠ్వాడా ప్రాంతం పత్యేకరాష్ట్రం కోరుతూ విద్యార్థులు ఆందోళన పునః ప్రారంభించగా హింసాకాండ ప్రజ్వరిల్లడంతో ఇక్కడకు 125 కిలోమీటర్లలో గల జిల్లా ప్రధాన కేంద్ర పట్టణమైన బీడ్‌లో నేటి మధ్యాహ్నం 3 గంటల నుండి రేపు ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు.

కలెక్టర్ కార్యాలయంలో బారసడి పెట్టు తదుపరిపెట్టడానికి, ప్రయాణీకుల బస్సు తగులబెట్టడానికి ప్రయత్నించిన విద్యార్థి మూకలపై పోలీసులు లాఠీ ఛార్జి చేసి, బాష్పవాయువు ప్రయోగించారని పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ టి ఎల్ రెడ్డి చెప్పారు.

గుంటూరు సమీపాన అగ్ని ప్రమాదంలో ఒకరి మృతి

విజయవాడ మే 28 (పి. టి. ఐ)

గుంటూరుకు మూడుమైళ్ళ దూరంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో నేడు సంభవించిన అగ్ని ప్రమాదంలో షేక్ వరిదాబీ అనే 60 సంవత్సరాల స్త్రీ మంటలలో చిక్కుకుని మరణించినది

రెండు పందల ఇండు నుండ గడ్డివాములు దగ్ధమైనాయి. ఒక పశువు చనిపోయింది నష్టమైన ఆస్తి విలువ రెండు లక్షల రూపాయలని అంచనా.

మంటలలో శరీరం కాలిన ముగ్గురు వ్యక్తులను చికిత్సకై గుంటూరు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

గుంటూరునుండి సరసరావుపేట నుండి అగ్నిమాపకదళంవారువచ్చి మంటలను ఆర్పివేశారు.

అటార్నీ జనరల్ వాదం పట్ల న్యాయమూర్తుల ఆందోళన

రాష్ట్రపతి ఎన్నిక విధానంలో ధర్మ సందేహంపై సుప్రీం కోర్టు విచారణ

న్యూఢిల్లీ మే 28 పి టి ఐ

అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్ సభ కూడా రద్దయి ఉన్న స్థితిలో కేవలం రాజ్యసభ సభ్యులను మాత్రమే వోటర్లు మండలిగా భావించి వారిచేత రాష్ట్రపతి ఎన్నిక జరిపించడానికి అవకాశం ఉన్నదని నిన్న అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డే చేసిన వాదంపట్ల సుప్రీం కోర్టు పత్యేక బెంచికి చెందిన న్యాయమూర్తులు నేడు ఆందోళన వ్యక్తపరచారు.

గుజరాత్ అసెంబ్లీ రద్దయి ఉన్నప్పటికీ శ్రీ వి. వి గిరి పదవీకాలం పూర్తి కాక ముందే అంటే ఆగస్టు 24వ తేదీకి పూర్వమే కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరిపించవచ్చునా అనే విషయంపై పభుత్వం కోరికకు సమాధానం తీర్చు చెప్పడానికి విచారణ జరుపుతున్న ఈ పత్యేక బెంచి నేడు రెండవ రోజున అటార్నీ జనరల్‌నుకొన్ని స్పష్టీకరణలు కోరినది.

ఆయన నిన్న చెప్పిన దాని పరిణామాలను స్పష్టపరచవలసినదిగా పలువురు న్యాయమూర్తులు ఒత్తిడి చేసినప్పుడు అటార్నీ జనరల్ రాజ్యాంగ వ్యవస్థ మొత్తం స్తంభించిపోయే అసాధారణ పరిస్థితి గురించి ఊహించుకోవలసి వచ్చినందుకు అవకాశం ఉండదని అన్నారు అలాటి పరిస్థితే వస్తే అప్పుడు రాష్ట్రపతి ఎన్నిక అనేదొక్కటే సమస్య కాదు అని ఆయన అన్నారు

"ఈనాడు దేశంలో జరుగుతున్న అసాధారణమైన సంగతులనుగురించి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేక పోయారు" అని న్యాయమూర్తి శ్రీ వింగళి జగన్మోహన రెడ్డి వ్యాఖ్యానించినప్పుడు తీడే ప్రతిధ్వనిగా అన్నారు

న్యాయమూర్తి శ్రీ పె. వి. రాజమన్నార్ తోడ్కొని లేనుకుని లోక్‌సభలేని పరిస్థితి ఏదో అసాధారణమైన సంఘటనగానే ఉండనక్కరలేదనీ, రాష్ట్రపతి ఎన్నిక జరగబోయే సమయంలో యాదృచ్ఛికంగానే లోక్‌సభ గడువు తీరిపోవచ్చునని సూచించారు. అప్పుడు ఏం జరుగుతుంది అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ డే ఆమోదించిన సమాధానం సూటిగా ఇవ్వకుండా పదవిలోనున్న మంత్రివర్గానికి ప్రధాన మంత్రిగా ఉన్నవ్యక్తి లోక్‌సభను రద్దుచేయమని సలహాఇస్తే రాష్ట్రపతి విరాళరించవచ్చునని చెప్పారు బ్రిటన్‌లో ప్రధాని సలహామేరకు రాణి విరాళరించిన ఉదంతాన్ని ఆయన పేర్కొన్నారు.

అసాధారణ పరిస్థితి

ఈ రోజు కోరు సమాధానమైనప్పుడు మొదట న్యాయమూర్తి శ్రీ ఎం హెచ్ బేగ్ తర్కరీత్యా సాగదీస్తే అన్నిరాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభ లేనిసమయంలో కూడా రాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిపించకపోవచ్చు

(మిగతా 2వ పేజీలో)

ఎ. ఐ. టి. యు. సి పై యు. టి. యు. సి విమర్శ

న్యూఢిల్లీ మే 28 (పి.టి.ఐ)

రైల్వే సిబ్బంది సమ్మె విరమణవల్ల ఆ ఉద్యోగుల ఉద్యమంపై నేతాజీ మొత్తం దేశంలోని కార్మికోద్యమంపైనే ప్రతికూల పభావం పడగలదని యు టి యు.సి పధాన కార్యదర్శి జతిన్ చక్రవర్తి అన్నారు

ఎ ఐ.టి.యు సి పాత "మోసపూరిత" మైనదనీ, రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సమితి "సైద్ధాన్తిక దివ్యతీసిం" దని "విచ్ఛిన్నకర దర్శ"కు తలపడిందనీ, సమ్మె విరమణ విచ్ఛేదం దాని అనివార్య పరిణామమేనని ఆయన చెప్పారు.

కార్మికుల ఓటమితో రైల్వే సిబ్బంది సమ్మె విరమణ జరిగిందని శ్రీయుతులు రాజ్ నారాయణ్ రబిరాయ్‌తోసహా పలువురు ఎస్.ఎస్.పి నాయకులు వ్యాఖ్యానించారు.

మామూలు స్థితి నెలకొనడానికి నెలరోజులు పట్టే సూచన

న్యూఢిల్లీ, మే 28 (పి.టి.ఐ)

రైళ్లలో తిరిగి ఎప్పటివలెనే అందే [illegible] పరిస్థితి ఏర్పడడానికి నెలరోజులు [illegible] ఉన్నట్టు శ్రీ [illegible] నేడిక్కడ అభి [illegible] తిరిగి చర్చలు జరపవలసిన తనకే బాధ్యత అప్పగించలేదు అయితే, సమ్మెకుపూర్వం ఏ అంశంపై చర్చలు విఫలమైపోయాయో ఆ అంశంపైనే సంభాషణలను పునః ప్రారంభించవలసిన అవసరం లేదని ఢిల్లీ చలిచిలానికు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు ఏ సమస్యపై నైనాసరే కార్మికులతో చర్చలు జరపడానికి పభుత్వం సంసిద్ధంగా ఉన్నదని శ్రీ ఖురేషీ అన్నారు.

రైల్వే ఆస్తుల ధ్వంసం వంటి హింసాత్మక సంఘటనలకు తలపడినవారిని తిరిగి పనిలోకి తీసుకోబోమని ఆయన స్పష్టం చేసారు.

మిగతావారు మాత్రం డ్యూటీలో చేరడానికి అనుమతించినట్టు ఆయన చెప్పారు.

సమ్మెలో పాల్గొనని కార్మికులకు ఆశలు చూపించి వారిని "కొనుక్కున్నదంటూ" పభుత్వంపై నమ్మిన ఆరోపణలు సత్యదూరమైనవని రైల్వే ఉపమంత్రి అందించారు క్లిష్ట సమయంలో పనిచేసిన ఈ కార్మికులను ప్రోత్సాహించక తప్పదు వీరికి ప్రమోషన్ ఇవ్వడమే కాకుండా వీరి పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కూడా పభుత్వం కృషి చేస్తుందని శ్రీ ఖురేషీ వివరించారు

అవినీతి నేరాలపై 500 మంది బీహార్ ఆఫీసర్లకు ఉద్వాసన

పాట్నా, మే 28 (పి.టి.ఐ)

అవినీతి ఆరోపణలు, లేక ఉద్యోగ కాలంలో, పవర్తనపై అభిశంసనలకు గురి అయిన 500 మంది బీహార్ పభుత్వోద్యోగులను శ్రీ గఫూర్ నాయకత్వాన ఏర్పడిన పభుత్వం, కాలపరిమితికి ముందుగానే రిటైర్ చేసింది.

సాధారణ భీమా సిబ్బంది జీతాలు హెచ్చింపు

న్యూఢిల్లీ, మే 28 పి టి ఐ

సాధారణ భీమా కార్పొరేషన్ ఉద్యోగుల వేతనాలను పభుత్వం సవరించినదనీ దీని వల్ల 15 వేల మంది సూపర్ వైజరీ సిబ్బంది, గుమాస్తాలు, సబార్డినేట్ సిబ్బందికి లాభం చేకూరుతుందని సిబ్బంది సంఘం పకటించినది.

ఈ సవరించిన కొత్త వేతన స్కేళ్ళు 1973 జనవరి ఒకటవ తేదీ మరియు లోకి వస్తాయి.

జూన్ ఆఖరులో ఫిలిం అవార్డుల బహూకరణ

చలనచిత్ర విభాగానికి డిప్యూటీ డైరెక్టర్ పదవి ఏర్పాటు

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, మే 28

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధి పరచే నిమిత్తం చలనచిత్రాల విభాగానికి పత్యేకంగా ఎక్స్ అఫీషియో అసిస్టెంట్ సెక్రెటరీ హోదాగల డిప్యూటీ డైరెక్టర్ పదవిని సమాచారశాఖలో సృష్టించింది ఈ పదవిలో నియుక్తమైన వై. రంగనాయకులు వక్రతిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర నిలింఅవార్డుల బహూకరణ సభను జూన్‌ఆఖరులో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా చలనచిత్ర అవార్డుల పదానో తలపెట్టి ఏర్పాటు చేయడం జరుగలేదు. ఈ మూడేళ్ళ రాష్ట్రంలో నిర్మించిన చలన చిత్రాలకు సబ్సిడీ కూడా ఇవ్వలేదు. ఈ కాలంలో విడుదలైన 16చిత్రాలకు సబ్సిడీ ఇవ్వాల్సి ఉన్నది.

ఇక నుండి రాష్ట్రంలో నిర్మించే పతి చిత్రానికి 50వేలకు బదులుగా లక్షరూపాయల సబ్సిడీని పభుత్వం ఇవ్వగలదు.

పభుత్వం చేపట్టిన జవుళి మిల్లులజాతీయీకరణకు నిర్ణయం

నాగపూర్, మే 28 (పిటిఐ)

పరిశ్రమల క్రమబద్ధం. అభివృద్ధిచట్టం కింద పభుత్వం చేపట్టిన జవుళి మిల్లులన్నిటినీ జాతీయంచేయాలని నిర్ణయించినది

జవుళిమిలుల జాతీయకరణకు సంబంధించిన బిలును పార్లమెంట్ వర్షా సమావేశంలో పవేశ పెడతారు.

మహారాష్ట్ర పరిశ్రమలు కార్మిక శాఖ మంత్రి శ్రీ ఎన్. ఎం. తిడ్కే నేడీ విషయం విలేకరులకు చెబుతూ గతవారం ఢిల్లీలో పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ సుబ్రమణ్యంతో యీ విషయం చర్చించామని చెప్పారు

బంగ్లా విద్యామంత్రి మృతిపట్ల సంతాపం

హైదరాబాద్, మే 28

బంగ్లాదేశ్ విద్యాశాఖ మంత్రి బంగ్లా భారత మైత్రీ సమితి అధ్యక్షులు శ్రీమతి బదున్నిసా అహ్మద్ మృతిపట్ల భారత, బంగ్లా మైత్రీ సంఘం రాష్ట్ర శాఖ సంతాపం పకటించారు.

విధేయులైన సిబ్బందిపై ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల ప్రతీకార చర్యలు

కలకత్తా, మే 28 (పి. టి. ఐ.)

భద్రపరచ అయిన రైల్వే కార్మికులు గుంపొతడి నేడు బరంగూర్ రైల్వేవర్క్ షాప్‌పై దాడిచేసి, సమ్మెలో పాల్గొనని 74 మంది కార్మికులపై దౌర్జన్యం జరపగా వారిలో కొంతమందికి తీవ్రమైన గాయాలు తగిలినట్లు, వారిదేహాలు రక్తసిక్తమైనట్లు పత్రికా సమాచారం బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే చెప్పారు

ఉద్యోగం నుండి తొలగింపబడిన కార్మికులు కొంతమంది బయటివారి సహకారంతో వర్క్‌షాప్‌లోకి తోరబడి సమ్మెలోకి రాకపోయిన 60 మంది కార్మికులను నగ్నంగా తిప్పారని వీరిలో 17 మంది ముఖాలకు ఎర్రరంగు పులిమారని బరగ్‌పూర్ నుండి తిరిగి వచ్చిన శ్రీ రేడిక్కడ పత్రికలకు వారికి చెప్పారు.

వీరిని రక్షించడానికై అదనపు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నాయకత్వాన వెళ్ళిన పోలీసు పటాలంపై దాడికి తలపడిన ఈ గుంపును చెదరగొట్టడానికై పోలీసులు బాష్పాలు జరిపారని శ్రీ రే పేర్కొన్నారు. పరిస్థితి ఇపుడు అదుపులో ఉన్నదని ఆయన చెప్పారు

గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేర్చించారు.

కంట్రోలు వస్త్రాల పంపిణీలో లోపాలు

బలహీనవర్గాలకు అందడంలేదని విమర్శ

బొంబాయి, మే 28 (పి.టి.ఐ)

బలహీన వర్గాలకోసం తయారుచేసున్న కంట్రోలు వస్త్రాలు పంపిణీస్థాయిలో పెద్ద పెద్ద లోపాలవల్ల ఆవరాలకు అందడం లేదని భారతీయ జనసమితి సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె సుందరమ్ అన్నారు.

లోపభూయిష్టమైన ప్రస్తుత పథకం కిందకూడా బలహీన వర్గాలలో అధిక సంఖ్యాకులు నివసించే గ్రామీణ ప్రాంతాలకు యీ వస్త్రాలను తరలించడానికి ఎట్టి చర్యలూ తీసుకోవడం లేదని కూడా ఆయన అన్నారు

కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానంపై పత్రికా పకటనచేస్తూ, సరసమైన ధరలకు పజలకు వస్త్రాలు సరఫరా జేయాలని కాంగ్రెస్ ఎంతగా ఆందోళన జరుపుతున్నదో అపుడు పరిశ్రమ కూడా అంతగా ఆందోళన చెందుతున్నదని. అయితే ఇందుకు కార్యవర్గం నిపాదుచేసిన తర్కం విషయంలో మాత్రమే పరిశ్రమకు కొన్ని సందేహాలు వస్తున్నాయని శ్రీ సుందరమ్ అన్నారు.

ఉదాహీన వర్గాలకోసం వస్త్రాలు ఇచ్చి వస్త్రాలు ఉత్పత్తి చేయడమనేది ఇప్పటికే అమలులో ఉన్నది సాలుకు పందకోట్ల రూపాయల నష్టానికి 80 కోట్ల చదరపు మీటర్ల వస్త్రం ఉత్పత్తి అవుతున్నదని ఆయన వివరించారు.

అధికంగాను, హేతుబద్ధంగాను పరిశీలిస్తే కంట్రోలు వస్త్రాల పథకం విచక్షణాదనీ, సామాన్య వస్త్రాల సరసమైన ధరలకు, కంట్రోలు వస్త్రాల ధరలకు మధ్య వ్యత్యాసం చాలా ఉండటంవల్ల పంపిణీ స్థాయిలో పలు వ్యతిరేక శక్తులకు సొమ్ము చేసుకోవాలని ఆశపడుతున్నదని దీనివల్ల నష్టపోతున్నది వినియోగదారులని శ్రీ సుందరం చెప్పారు.

పత్తిధరల విషయంలో పరిమితి విధించాలనే కాంగ్రెస్ సూచనమేరకు ప్రస్తుత విధానం 1948 నుండి 1967వరకు ఇందుకు పయత్నించింది అధికారులు నివసించిన తరువాతనే దానిని విరమించుకున్నారన్నారు ప్రతి ఉత్పత్తిని భారీ ఎత్తున పెంచడం ఒక్కటే ఇందుకు సరైన పరిష్కార మార్గమని ఆయన అన్నారు.

ఇండియాకు సహాయంపై అమెరికా పునఃపరిశీలన

అణుశక్తిసాధన ప్రయోగంపట్ల అక్కసుతోచర్య

న్యూయార్క్, మే 28 (పి. టి. ఐ)

ఈ నెల 18న భారత దేశం అణుశక్తి సాధన పాటవ పరీక్ష జరపడంపట్ల తమ విముఖతను వ్యక్తపరుస్తూ, భారత దేశానికి "సహాయం" విషయం పునఃపరిశీలనకు అమెరికా పభుత్వం ఆదేశించినది.

సహాయానికి సంబంధించిన వ్యవహారాలను చూడే ఉన్నతాధికార సంస్థలు అత్యున్నతాధికార స్థాయిలో పరిశీలన జరుగుతున్నట్లు విదేశాంగశాఖ అధికార పతినిధి నేడు దురపరిణాన

భారతదేశం అణుశక్తి పేలుడు నిర్వహించిన విమ్మటనే తామినిర్ణయం గైకొన్నట్టు ఆయన పేర్కొన్నారు.

నెల్లూరులో 30 పూరిళ్లు పరశురామ ప్రీతి

నెల్లూరు, మే 28 (పి.టి.ఐ)

నెల్లూరులో రైలు మార్గం సమీపాన గత రాత్రి సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో 30 పూరిపు దగ్ధమైనాయి. మంటల వేడిమికి ఈ ప్రాంతంలో టెలిఫోన్ తీగలు తరిగిపోగా టెలిఫోన్ కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగినది.

పాఠకులకు మనవి, గమనిక

కొంతకాలంనుండి న్యూస్‌ప్రింట్ ధర కనివినీ ఎరగనంతగా పెరిగిందనీ, యింకా పెరుగుతున్నదనీ, పాఠకులకు తెలుసును. ఇతర ముడిపదార్థాల ధరలు కూడా అనునిత్యం తాటి ప్రమాణానికి పెరుగుతున్నాయి. కార్యాలయ నిర్వహణ ఖర్చులు దాదాపు దుర్నిరీక్షణకి చేరుకుంటున్నాయి.

తత్ఫలితంగా "ఆంధ్రభూమి" విడి ప్రతి ధరనూ, లేదా చందా ధరలనూ యథావిధిగా ఉంచడం అసాధ్యమైనది అందువలన, తప్పనిసరిగా 'ఆంధ్రభూమి' విడి ప్రతి ధరనూ, చందారేట్లనూ పెంచవలసివచ్చింది. జూన్ 1వ తేదీ నుండి ఆంధ్రభూమి చందారేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి.

అమ్మకపు ధర

అన్ని రోజులలో (ఆదివారాలతోసహా) 18 పైసలు

చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.	విమానం ద్వారా రు. పై.
ఒక నెలకు	5-40	6-00	6-60
మూడు నెలలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

ప్రస్తుత చందాలు మార్చు చేయబడిన రేట్లు కనుగుణంగా సరిచేయబడును.

సర్క్యులేషన్ మేనేజర్

మీరు టూత్‌పేస్ట్ వాడుతున్నారా!

టూత్‌పేస్ట్‌లోని గుణాలన్నీ ఫారూఖీ పండ్ల పొడిలో కూడా ఉన్నాయి. ఫారూఖీ పండ్లపొడి వాడి చూడండి. అది సగం ధరకే మీకు లభ్యమవుతుంది.

ఫారూఖీ పండ్లపొడి మీ ఇగుళ్లను గట్టి పరచి మీ పలువరసను మెరిపిస్తుంది.

ఫారూఖీ పండ్లపొడి వలన మీ జేబులోని డబ్బు తరిగిపోదు మీ పళ్ళు మెరుపు తరిగిపోదు.

ఫారూఖీ



పండ్లపొడి తయారుచేయువారు

కార్ఖానా తిండా తిరిస్మాత్.
అంబర్ పేట హైద్రాబాద్

KALPANA 7-63/74

పంచాంగం

బుధవారం, మే 29

శ్రీ క్రోధి నామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల అష్టమి ఉదయం గం. 6.27 నిం॥ వరకు తదుపరి నవమి రాత్రి శేషిస్తుంది. తదుపరి గం. 4.01 నిం॥ వరకు తర్వాత దశమి పుష్య సాయం త్రం గం॥ 5.34 నిం॥ వరకు. తర్వాత ఉత్తర వర్జ్యం రాత్రి గం. 1.35 నిం॥ నుండి గం. 2.09 నిం॥ వరకు

దినమంతయూ సర్వ సౌభాగ్యముగా అతిశయము.

ఉదయము కొత్త వ్యాపారము, పొంగళ్ళు, గృహప్రవేశాదులు మధ్యాహ్నం శుభము కాదు.

మధ్యాహ్న పూర్వం ప్రయాణము అహింగంగ సభలకు, శుభాంగ సంబంధ నిశ్చయములకు, శుభము కాదు

వ్యాపార సంబంధం కలిగి అంగారకుడు సౌకర్యము పేరు దర్శ తగును మూనెలు మూనెగింబలు, పత్రి, ఇనప్పనారు యశాభివృద్ధి గా నుండును.

ఆంధ్ర భూమి

బుధవారం, 29 మే 1974

ఎట్టకేలకు వివేకం

ఎట్టకేలకు రైల్వే సిబ్బంది తమ సమ్మె మానుకొని యథా ప్రకారం పనిలో చేరారు సమ్మెను నిర్వహించిన కార్యాచరణసమితి నాయకులు సమ్మె విరమణకు ఏకపక్షనిర్ణయం తీసుకున్నారు.

అనవసరంగా, జాలికరంగా ఇరవై రోజులపాటుసాగిన రైలు సమ్మె భారత రైల్వేల ఫెడ్ యూనియన్ ఉద్యమ చరిత్ర లోనే ఒక విషాద అధ్యాయం. సమ్మెచేసినవారు నష్టపోయారు దేశప్రజలు విపరీతమైన కష్టాలనుభవించారు. జాతీయార్థిక వ్యవస్థదారుణంగాగాయపడింది సమ్మె ఎవరికి ప్రయోజనాన్ని చేకూర్చకపోగా అందరికీ నష్ట దాయకంగా పరిణమించింది దత్యంతరం లేక సమ్మె చేయ వలసి వచ్చిందని కార్యాచరణ సమితి వారన్నారు. అంతకంటే అద్భుతకల్పనఉండబోదు. పెళ పెళాల్పాటాలతో ప్రారంభమైన సమ్మె చివరకు కుప్పగా కూలి పోయింది. ఓడిపోయినవారిని విమర్శించడం సభ్యత కాదు. బతే సమ్మె విరమించినందుకు వాళ్ళను అభినందించడం అ:త కంటే అసాధ్యం సమ్మెవిరమణ పట్లసంతృప్తి ప్రకటించవచ్చును గాని అందులో సంతోషించ వలసింది ఏమీ లేదు. సమ్మె తెచ్చిపెట్టిన దుష్పరిణామాలను ఒకసారి తలచుకోవాలి. ఇరవై రోజుల సమ్మెవల్ల రైల్వే వారికి అదాయ నష్టం 50 కోట్ల రూపాయలు; సిబ్బందికివేతనాలనష్టం 25కోట్ల రూపాయలు; జాతీయ ఆర్థిక వ్యవస్థకు నష్టం 500 కోట్ల రూపాయలు. ఇవి స్థూలమైన అంచనాలు. వివరాలతో సహా అంకెలు తీస్తే నష్టాలు ఇంకా ఎక్కువఉంటాయి. తమ సమ్మెద్వారా రైలు సిబ్బంది దేశాన్ని దారుణంగా నీరసింప జేశారు. నిజానికి సమ్మె వారం పదిరోజులకితమేఆగిపోయింది. ఆ తర్వాత అదితడుస్తూ కొన సాగింది. మంగళవారం వారు ఒక వార్తాసంస్థ విలేకరికి రైల్వే ఉద్యోగి ఒకరు వివరించినట్టు సమ్మె విరర్థకతను దానినాయ కుల కంటె సిబ్బందియే ముందుగా గ్రహించారు స్వప్రయోజనాల కోసం పరమ స్వార్థపరులైన ప్రతిపక్ష నాయకులు రైల్వే సిబ్బందిని సమ్మె లోకి లాగి వాళ్ళకు తీవ్రమైన అపకారంచేశారు. ఎవరికిలాభం లేని సమ్మె ఆగిపోయినందుకు హర్షం వెలిబుచ్చడం ఆత్మ వంచనా, పరవంచనాఅవుతుంది ఇనప్పటికి మర్యాద కోసం సంతోషాన్ని వ్యక్తీకరించాలి. అందుకే ప్రధానిశ్రీమతిఇందిరా గాంధీగారు సంతోషంప్రకటిస్తూ దానితోపాటు, "ఇంతకంటే ముందునాకే తగిన జరిగితే బాగుండేదో అందుకు సంతాపపడు చున్నాను. విరమించుకోవడంలో కాదార్యం ఏమీ లేదు; ధీరోద్ధత అంతకంటే లేదు. మారాంతరంలేదనుకున్నప్పుడు సంతా కొనసాగితే సమ్మె నాయకుల ఖండారం బయటపడుతుంది కనుక సమ్మె విరమించు కున్నారు

సరే, సమ్మె అగిపోయింది. తర్వాతకార్యక్రమంఏమిటి:సమ్మె సృష్టించిన శతాధిక సమస్యలు గుట్టలుగా పడిఉన్నాయి వాట న్నిఎదిని జాగ్రత్తగా చిక్కు ముడి విప్పాలి సమ్మె విర మణ ప్రకటనలో కూడా నాయ కులు డొంక తిరుగుడు విధా నాన్ని అవలంబించారు కార్యా చరణ సమితివాళ్ళు సమ్మె విర మణ తీర్మానాన్ని సరాసరి ప్రభుత్వానికిపంపించలేదు వార్తా పత్రికల ద్వారా ప్రభుత్వానికి అందచేశారు. అధికారికంగా ప్రభుత్వానికి పత్రం అంద నప్పుడు ఎలాఅనంతర చర్యలు తీసుకుంటుందని ఒక విలేకరి నాయక ప్రతినిధిని ప్రశ్నిస్తే. "పత్రికల ద్వారా ప్రభుత్వానికి తెలుస్తుంది" అనిజవాబిచ్చారు తెలియడంవేరు అనంతరచర్యకు అధికారికమైన ఆధారంఉండడం వేరు. ఏమైనప్పటికి సమ్మె అగింది కనుక నిర్బంధంలో ఉన్న కార్మిక నాయకులందరిని ప్రభుత్వం వెంటనే విడుదల చేయడం అవసరం. వాళ్ళు, ప్రభుత్వ ప్రతినిధులు కలిసి సమాలోచనలు జరిపి ఒప్పం దాలు వాసుకోవలసిన తతంగం ఉందికదా! కార్యాచరణ సమితి పెద్దలు లేనిపోని ప్రతిపాదనలకు పోకుండా ప్రభుత్వంతో సరాసరి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపాలి. ఏకపక్షంగా సమ్మె విరమిస్తూనే కార్మిక నాయకులు ప్రభుత్వం దానికంగీకరించాలని దీనికంగీక రించాలని ఆజ్ఞాపనల ధోరణిలో ప్రకటనలు చేశారు. అమాయ కత్వం నటిస్తూ, సమ్మె జర పాలనే ఉద్దేశం రైల్వేసిబ్బందికి అసలు లేనేలేదని, పరస్పర సంప్రతింపుల ద్వారా ఒకకొప్పం దానికి రావాలనేదే వాళ్ళకోర్కె అని నాయకులిప్పుడు వివరిస్తు న్నారు. వాళ్ళ ధోరణి చూస్తే సమ్మె జరిపించాల్సిందని ప్రభు త్వమే వాళ్ళను కోరినట్టు ధ్వని స్తున్నది. సమ్మెవల్ల రాలోయే దారుణ ఫలితాలు ముందుగానే తెలుసునని నాయకులన్నారు. అనగా బుద్ధిపూర్వకంగా దేశ ప్రయోజనాలకు హాని తలపెట్టా రన్న మాట. తమ స్వార్థం కోసం రైల్వే సిబ్బంది శ్రేయ స్సును బలివేశారు. ఇప్పటి కైనా సమ్మె నాయకులు తమ ప్రగల్భాలు కట్టిపెట్టి వివేకంతో వ్యవహరిస్తే బాగుంటుంది.

సమ్మె ముగిసింది, రైల్వే సిబ్బంది చిత్తుగా ఓడిపోయారు. అందులో కొందరు సమ్మె సమ యంలో విధ్వంస కార్యక్రమా లకు గృహదహనాలకు సాటి సిబ్బందిపట్ల దౌర్జన్యానికి పాల్ప డ్డారు. అలాంటి ప్రమాదకర మైన వ్యక్తుల పట్ల దయాదాక్షి ణ్యాలు బొత్తిగా అనవసరం. కార్మికులకు సమ్మెచేసే హక్కు ఉంద కాని రైల్వే ఆస్తులను ధ్వంసం చేసే హక్కు ఎంత మాత్రమూ లేదు. సాటిసిబ్బంది మీద దౌర్జన్యం జరిపే హక్కు అంతకంటే లేదు. ప్రతీకార చర్యలకు ప్రభుత్వం తలపడ రాదు సమ్మెచేసిన వారందరినీ సానుభూతితో చూడాలి. బతే అందులోఉగ్రవాదులనుమాత్రం చట్టం ప్రకారం శిక్షించాలి. ఉగ్ర వాదులు, విధ్వంసక ప్రియులూ, దేశానికి సంఘానికి సర్వదా ప్రమాదకరం. మూక ఉమ్మడి బర్తరఫ్‌లకు ప్రభుత్వం తలపడ రాదు. బలాబలాల పోటీలో ప్రభుత్వం గెల్చింది కనుక ఔదార్యంతో వ్యవహరించాలి తాను ఇదివరకే అంగీకరించిన సిబ్బంది కోర్కెలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలి. బతే మళ్ళీ ప్రజలమీద తలకుమించిన భారాన్ని వేయకండా జాగ్రత్త పడాలి. ప్రజానీకం రక్తంపీండి కొన్ని వర్గాలను పోషించడం సాంఘిక న్యాయం కానేరదు. అన్నిబరువుల్నీ చివరకు ప్రజలే మోయవలసి వస్తున్నది. ఇప్ప టికే జనావళి నానా యాతనలు అనుభవిస్తున్నది. ప్రభుత్వం వేస్తున్న భారం బాలక వర్తక వాణిజ్య వర్గాలవారు ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తున్నారు నిజానికి వర్తకులు సంఘాన్ని దారు ణంగా లూటీచేస్తున్నారు. రైల్వే సిబ్బంది పట్ల పరమ కఠినంగా వ్యవహరించిన ప్రభుత్వం నీతి బాహ్య వర్తక వర్గాలవారిని గారాబంగా చూడటం గమనించ దగినది రైల్వే సమ్మె ఆగి పోయింది గనుక వర్తకులుదాని సాకు చెప్పి ధరలు పెంచే పద్ధ తికి ఇకనైనా స్వస్తి చెప్పాలి బతే ఇదంతా అరణ్యరోదన వర్తకులు వినరు. ప్రభుత్వం వాళ్ల జోలికి పోదు. ఎందుపల్ల నంటే ఉభయులూ లాలూచిపడి నిస్సహాయులైన దేశప్రజలను యథేచ్ఛగా దోచుకుంటున్నారు.

ఐ.ఎన్.టి.యు.సి.రాష్ట్రీ కార్యాలయాన్నికలపై దర్యాప్తునకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 28

ఐ.ఎన్.టి.యు.సి. కేంద్ర సంస్థ పక్షాన శ్రీ ఎ.పి. సీతెన్న స్వాధీనంలో ఈ నెల 28న తెల్లవారుఝామున కార్యాలయాన్ని తగలబెట్టి కార్యకర్తలపై దాడి చేసిన ఎస్సెస్సెలు పూర్తిగా తమ ఆధ్వర్యంలో జరిగినవని ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి విజ్ఞానిలకు తీర్పునివ్వాలని శ్రీ ఎ.పి. కార్యకర్తలకి విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు నవాబ్ జాన్, పి. సంజీవయ్య ఒక ప్రకటన చేశారు

శ్రీ సీతెన్న (తమ) రుద్ధ కార్యకలాపాలకి నిదర్శనం 178 కార్మిక సంఘాలు సభ్యత్వాన్ని కోల్పోవడం అనుకూలంగా 112 మంది ప్రతినిధులు ఇందిరాహోటల్ లో సమావేశమైనారు. ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రీయ కార్యనిర్వాహకవర్గం ఎన్నికల నిర్వహణకు కూడా కర్తలైనారు.

నారాయణగూడాలోని ఐ.ఎన్.టి.యు.సి. కార్యాలయంలో జరిగిన సమావేశం ఈ దిగువ కారణాలవల్ల కనువిరుద్ధమని తమ సమావేశంలో పాల్గొన్న పలువురు ప్రతినిధులు భావించినట్లు వారా ప్రకటనలో తెలిపారు. అసలందరి నిస్సందేహంగా సత్యంగా ఎన్నికైన 55 మంది ప్రతినిధులకు అనుమతి నిరాకరించడం రద్దయిన, అసత్యంలేని సంఘాలు కలిగిన 43 మంది ప్రతినిధులకు అనుమతించడం. అయాసంఘాలు ఎన్నుకొన్నవారుకాక ఇతరులు నిర్మించిన ప్రతినిధులుగా గుర్తించడం లోగడ జరుగు, కొన్ని అంగీకారానికి విన్నంగా సిర్పూర్ పేపర్‌మిల్స్, తదితర సంఘాలకు చెందిన 55 మంది ప్రతినిధులను గుర్తించడం క్రమ విరుద్ధమైన తప్పులుగా వారాపకటనలో పేర్కొన్నారు.

ఈ వ్యవహారాన్ని పక్షపాతంగా దర్యాప్తు జరిపి నిర్ణీత కాల వ్యవధిలోగా కార్యనిర్వాహకవర్గానికి నివేదించే విధంగా దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయాలని తమ సమావేశం కేంద్ర సంస్థను అభ్యర్థించినట్లు వారు పేర్కొన్నారు

అంతేకాక మే 26న జరిగిన కాని అ తర్వాత కాని, కోరు నిర్ణయం వల్ల సంఘానికి ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రీయ కార్యనిర్వాహకవర్గం ఎన్నికల జరపాలని అదిలాబాద్ అడిషనల్ జిల్లా జడ్జి జారీచేసిన ఇంజక్షన్ ఉత్తర్వు దృష్ట్యా కూడా ఈ ఎన్నిక క్రమవిరుద్ధమని వారా ప్రకటనలో వివరించారు. అయా కార్మిక సంఘాల సభ్యత్వం అనుమతించే ప్రతినిధులసంఖ్య వివరాలను వారా ప్రకటనలో పేర్కొన్నారు.

అంతేకాక తొట్టి ఐ.ఎన్.టి.యు.సి.లో మమేకగావాలను తొలగించేందుకై కార్యవర్గం స్థానే అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలన్న హామీదాన్ని కూడా పొందలేదని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల శ్రీ స్టీఫెన్స్ చర్యలన్నీ క్రమ విరుద్ధమనీ, చెల్లనివన్నీ ప్రకటించి సలహాదారుగా తమ సమావేశం కేంద్ర కార్యవర్గానికి విజ్ఞప్తి చేసినట్టు వారు పేర్కొన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్రీయాలకి కార్యాచరణ సమితి శ్రీ నవాజ్ జాన్ కన్వీనర్గా, శ్రీ పి.ఎస్. నాయుడు చైర్మన్‌గా 14 మంది సభ్యులతో ఏర్పడినట్టు వారా ప్రకటనలో తెలిపారు.

'మితవాదపంథా వైపు ప్రభుత్వం మొగ్గు'

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లీ, మే 28 (పి.టి.ఐ)

"మితవాద పంథావైపు మొగ్గుతూపుతూ" అంతర్జాతీయ సంబంధాలలో ప్రభుత్వం "స్పష్టంగా తిరోగమనం" పాటించిందని మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఆరోపించింది

ప్రస్తుత ప్రభుత్వంపాలనే జాతీయ పక్షస్వామ్యశక్తులతోడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అవసరమని దీర్ఘపరిశీలన పై అమోదించిన ఒక నివేదికలో కార్యవర్గం పేర్కొన్నది ఇటీవల జరిగిన సమావేశమై అమోదించిన అనివేదికను నేడు పత్రికలకు అందజేశారు

జాతీయత్వ ప్రత్యక్ష పోరాటాలతో అధికారం పోస్టులోని మితవాదులు సంప్రదింపులు జరుపుతూ దానుకోవడం అన్నదికంటె ఆందోళనకరమైన బాటలో ఒకటని అనివేదికలో పేర్కొన్నారు.

అధికారంగల ప్రభుత్వం మితవాద పంథావైపు మొగ్గి, "అభివృద్ధి నిరోధక స్వార్థపరశక్తులనూ, పెట్టుబడిదారులనూ సంతృప్తిపరచడానికి ప్రజల వ్యాయమైన కోర్కెలపట్ల, వారి పోరాటాలపట్ల కఠిన వైఖరి తీసుకుంటున్నదనీ అయితే అంతర్జాతీయ పరిస్థితి పూర్తిగా మితవాద పంథా వైపుమళ్ళి పోయిందనే నిర్ధారణకు రాకూడదని ఆ నివేదికలో పేర్కొన్నారు

ప్రభుత్వం క్రమ క్రమంగా మితవాద పంథా వైపు పోవడంతో కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తులు "అందోళన"చెందారనీ అయితే ఏమి చేయాలో వారికి తెలియదని కార్యవర్గం పేర్కొన్నది పలు న్యాయమైన కోర్కెలని మద్దతుగా ముందుకు వస్తే కలుపుకోకపోతే మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు తోడ్పడుతూ దేశానికి హానిచేయడమే కాగలదని "కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తులు గుర్తించేటట్లు చేయాలి" అని ఆ నివేదికలో పేర్కొన్నారు

జాతీయ పక్ష, ప్రజాస్వామిక పార్టీలు, కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తులూ కలసి" పోరాడితే మితవాద పంథా వైపు ప్రభుత్వ గమనాన్ని నిరోధించి మళ్ళీ "వెనుకకుతిప్పు గలమని" జాతీయ పక్షాల ఐక్యత ముఖ్యం అయితే కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తుల మద్దతు లేకుండా వారు పెద్దగా ఏమీ చేయలేని మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కె.డి. రాజేశ్వరరావు ఆ నివేదికను పత్రికా విలేకరులకు అందజేసూ చెప్పారు.

సమస్యల ఉత్పన్నమూ, అశాంతికరమైన కాంగ్రెస్‌లో ప్రగతిశీల శక్తులు "కాంగ్రెస్ నాయకత్వానకల జన పాలనం" తోటి అన్ని స్థాయిలలోనూ సన్నిహిత సంబంధాల ఏర్పాటు చేసుకొనడమే మితవాద కమ్యూనిస్ట్ పార్టీ ప్రధానకర్తవ్యమని ఆ నివేదికలో సూచించారు.

అధికార పక్షంలో విధాన పరమైన విభేదాలు తీవ్రతరమవుతున్నదనీ దీనితోఅంతర్గత పోరాటాలు, వెనుకనున్నాయనుకోరింతతీవ్ర రూపం తీసుకుంటాయనీ, దాని ఫలితంగా కాంగ్రెస్‌లోని ప్రగతిశీల వాదులతోకలసి జాతీయ, ప్రజాస్వామిక శక్తుల మధ్య ఐక్యత పొందవలసి అవకాశాలు మరింత పెరుగుతాయని నివేదికలో పేర్కొన్నారు

జాతీయపక్షాలమధ్య ఐక్యతవల్ల ప్రజలలో ఉత్సాహం పెరిగిందనీ, అనేక రాష్ట్రాలలో మార్క్సిస్టులలో "సైద్ధాంతిక సంబంధాలు" నెలకొల్పుకొంటున్నాయనీ శ్రీ కె.డి. రాజేశ్వరరావు చెప్పారు.

గ్రామీణ పేదలకి ప్రభుత్వం నిజమైన పథకాలను తమపక్షపార్టీలు స్వీకరిస్తాయని కూడా ఆయన చెప్పారు.

ప్రధాని ఇటీవల అనుసరించిన విదేశాలన్నీ హేరంగా వివరించాయని రైల్వే సిబ్బంది సమ్మెకాలంలో జరిగిన బాధలన్నిటికి అసలే బాధ్యతని ప్రభుత్వాన్ని విమర్శిస్తు ఆయన చెప్పారు.

పాలనాధికారాలను హస్తగతం చేసుకోవానికి తాంధిగా విధాన పరంగానూ విదేశాల పార్లమెంటులూ రద్దుచేయించాలనే ఆశయంతో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు రాజకీయదాడి ప్రారంభించారనీ, పనుతూ "వారు తమ కుట్రలన్నిటినీ దీటుగా తిప్పికొడతారని శ్రీ ఆయన పరిస్థితి నాయకత్వానికి వదిలేస్తున్నారని అనివేదికలో పేర్కొన్నారు. "పరిస్థితి వ్యవస్థీకరించి నిర్మాణం లేయడానికి ఉదేశించిన మితవాదుల కుట్రలో భాగమే" ఆయన పార్టీ "పాలన, ప్రజాస్వామ్య విధానమని మితవాది కమ్యూనిస్టుపార్టీ అనివేదికలో విమర్శించింది

జూన్ 2న 'శివాజీ' తపాలా బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ మే 28 (పి.టి.ఐ)

భారతదేశ శివాజీ పట్టాభిషేక 300వ వార్షికోత్సవ సందర్భంగా ఉంచి తపాలా శాఖ జూన్ రెండవ తేదీన ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేస్తున్నది శివాజీ బొమ్మ గల 25 పైసల స్టాంపును మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ కోటపై విడుదల చేస్తారు.

చౌఎన్‌లై అస్వస్థత

పెకింగ్ మే 28 రాయిటర్

తన ఆరోగ్యస్థితి వెనుకటికి ఉన్నంత సంతృప్తికరంగాలేదని చౌఎన్‌లై ప్రధాని చౌఎన్‌లై నిన్న చెప్పారు అస్వస్థత కారణంగా చౌఎన్‌లై ఇటీవల కొన్నివారాలు ఉండవలసి అధికార కార్యక్రమాలను బాగా తగ్గించుకున్నారు

బ్రిడిష్ మాజీ ప్రధాని ఎడ్వర్డ్‌హీత్‌తో చర్చలకు ఉపక్రమించేముందు ప్రతి కార్యక్రమం ప్రశ్నలకు సమాధానంగా చౌఎన్‌లై పై విధంగా చెప్పారు చైనా ప్రధాని బాగా అలసిపోయినట్టు కనిపించారు. ఎప్పటివలె ఉత్సాహంగా లేదు

రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై సుప్రీం కోర్టు విచారణ

(1వ పేజీ తరువాయి)

నవే అటార్నీ జనరల్ వాదనను గురించి విస్తరించారు.

అటువంటి తీవ్ర అసాధారణ పరిస్థితి ఏర్పడలేదు అని మాత్రం శ్రీ దే అన్నారు ఒక వేళ అటువంటి పరిస్థితి వస్తుందనుకున్నప్పటికి రాష్ట్రపతి ఎన్నికలో అన్నిరాష్ట్రాల విధానసభలు పాల్గొనాలని అర్టికల్ 54నిర్దేశిస్తున్నట్టు అర్థం అవుతుందే తప్ప వీలులేదని అన్నారు ఆ అర్టికల్ నియోజకవర్గం సభ్యులుగా ఎవరెవరు ఉండవచ్చునని విషయం మాత్రమే చెబుతున్నది. వారు పార్లమెంట్ ఉభయసభలలో దేనిలోనైనా, లేదా ఏదేని రాష్ట్ర అసెంబ్లీలోనైనా సభ్యులుగా ఉండాలని నిర్దేశిస్తున్నదని శ్రీ దే అన్నారు.

ప్రభుత్వము ఎన్నికల కమిషన్ కూడ ఇబ్బందుల్లో ఒక రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిపించడంలో జాప్యం చేయడంవంటి పరిస్థితిని రాజ్యాంగం ఊహించలేకపోయిందని న్యాయమూర్తి శ్రీ రెడ్డి అన్నారు

న్యాయమూర్తి శ్రీ అన్నా: రాష్ట్రపతి ఎన్నిక ఆగకుండ 24వ తేదీలోగా జరిపించడానికి ఉంటుందని తెలుగుగతక గుజరాత్ అసెంబ్లీకి ఉభయసభల ఎన్నికలు జరిపించడానికి అవకాశం లేకపోయింది అని పేర్కొంటారు

శ్రీ దే సమాధానం: "అటువంటి అవకాశమే ఉంటే వివరణకోసం మళ్ళీ మీముందుకు వచ్చేదేమో"

న్యాయమూర్తి శ్రీ రెడ్డి వేసిన మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీ దే "ఎన్నికలు జరిపించే అవకాశం ఉంటేదా లేదా అనే విషయాన్ని మీరు దర్యాప్తు చేస్తారా" అని పేర్కొంటారు.

రాజ్యాంగంలోని 55వ అర్టికల్ రాష్ట్రపతి ఎన్నికలో అనియోజకవర్గపు సభ్యులు ఎలా వోటు చేయాలో అనూ కాలను విధిస్తున్నదని శ్రీ దే వివరించారు.

శ్రీ కృష్ణదాదూడ్ తోక్కం చేసుకుని "ఆశ్చర్యకరమైన" విషయ మేమిటంటే పోటీపడుతున్న విషయంలో రాష్ట్రాలన్నిటికి కలిపి ఒకసంక్ శేత్రాన్నికి మరోసంక్ సమానత్వం ఉండాలని మొదటి కాలంలో లేనప్పటికి, మొదటిదాంట్లో అలా ఉన్నట్టు రెండవదాంట్లో "భావిస్తున్నదని" అన్నారు

శ్రీ దే సమాధానమిస్తూ ఆ అర్టికల్‌లో నిజంగా ముఖ్యమైనభాగం వోటరు ఏయే లెక్క ప్రకారం వోటువేయాలో సూత్రీకరిస్తున్నదని అన్నారు.

రాజ్యాంగ నిర్మాతలు ఊహించినదే

విన్న తమ వాదంలో శ్రీ దే రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని రచిస్తున్నప్పుడు రాష్ట్రపతి ఎన్నిక సమయంలో ఏదేనిరాష్ట్ర అసెంబ్లీ భాగీగాఉండే అవకాశం ఉన్నదని ఊహించారని చెప్పారు. అందుకే 55వ అర్టికల్‌లో "సాధ్యమైనంత మేరకు" అనే మాటలు వాడారని వివరించారు తన వాదాన్ని ఇంచరుకోడానికి శ్రీ దే నేడు రాజ్యాంగసభ కర్తృత్వంలో అంశాలను ఉటంకించారు.

శ్రీ కె.టి. షా అనే రాజ్యాంగసభ సభ్యుడురాష్ట్రపతిఎన్నికలయోజనపోటీలో పద్ధతి లో జరిపించాలనే సవరణకూడా తెచ్చారని దానినిబట్టి ఈ అశాంతకరం రావచ్చునని వారు ఊహించకపోలేదని శ్రీ దే అన్నారు.

నేడు తమ వాదాన్ని ముగించేముందు శ్రీ దే 1961లో రాజ్యాంగం 11వ సవరణద్వారా 71వఅర్టికల్‌తోపాటుగసభ్యులను ప్రవేశపెట్టడంతో అర్టికల్ 54లో పేర్కొన్నట్టు వారికి ఓటర్లుగా జరిగినప్పటికీరాష్ట్రపతి ఎన్నిక నిలుపుటకు ఏ మాత్రం భంగం రాదని దాని గురించి ఎటువంటి వాదోపవాదాలకు అస్కారం కూడా లేకుండా చేసినది.

ఆ కాలంలో ఉపయోగించిన మాటలు "ఏ కారణం చేతనైనా ఏదేని వారికి ఉన్నా" అనేవి. ఈ వాక్యవిన్యాసం పదేపదే వారు పరిమితిం విధించడం [illegible] వస్తున్నదనీ [illegible] విస్తారమైనదనే [illegible] విషయాన్నే వోక్కి [illegible] వివరించారు

కాని ఏ కారణం చేతనైనా ఉండవచ్చు నాలేకూనవల కావచ్చు. అసెంబ్లీని రద్దు చేసినందువలనూ కావచ్చు అని శ్రీ దే అన్నారు.

అదనపు సొలిసిటర్ జనరల్‌వాదం

అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ ఎన్.ఎస్. వారిచన్ వేసు వాదన ప్రారంభించారు. నియోజకవర్గం అనేది రాష్ట్రపతి పదవిలో ఉన్న వ్యక్తి గడువు తీరినందువల్ల కాని, మరణించినందువల్ల కాని లేదా తొలగించబడినందువల్ల కాని కాని ఏర్పడినట్లయితే కొత్త రాష్ట్రపతిని ఎన్నుకోవానికి సిద్ధంగా ఉండే శాశ్వత స్థాయికల వ్యవస్థ అని వర్ణించారు.

నియోజకవర్గ పరత్వాన్ని విరోధిస్తున్న అర్టికల్ 54లో సవరణ ప్రస్తావనలేదు అది కాలాతీతమైనది అని నారిచన్ వాదించారు

లోక్‌సభ, అసెంబ్లీలను ఆ అర్టికల్ ఐదేళ్ల సంస్థలుగా భావించలేదు శాశ్వతంగా కొనసాగే సభలుగా మాత్రమే భావించినది అని ఆయన అన్నారు.

న్యాయమూర్తి శ్రీ అన్నా: 54వ అర్టికల్‌లో ఉద్దేశించినవి ఐదేళ్ల అసెంబ్లీలే శాశ్వతంగా కొనసాగే సంస్థలకావు, అసెంబ్లీలో ఎన్నికైన సభ్యులు ఐదేళ్ల గడువు వారే.

శ్రీ నారిచన్: వలాలా ఐదేళ్లపాటు ఉండే అసెంబ్లీ అని అది ప్రస్తావించడం లేదు.

మహారాష్ట్ర వాదం

మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్ అటార్నీ జనరల్ వాదాన్ని సమర్థిస్తూ వేదు లిఖిత వాదనలను కోరుకు సమర్పించారు పార్లమెంట్‌లో లేదా అసెంబ్లీలో కాలీ రాష్ట్రపతి ఎన్నికకు అవరోధంకావని అన్నారు

అర్టికల్ 54లోని "సాధ్యమైనంత వరకు" అనే మాటలను ఆయన కూడా పేర్కొన్నారు అర్టికల్ 55కు తాము చెప్పిన వ్యాఖ్యానాన్ని ఆధారంగా తీసుకుని అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా శాసన సభను రద్దు చేయించి ఎన్నికల వలిగాలని కాదుమాడు చేయవచ్చునని వాదించడగూడదని అన్నారు ఊహాత్మకమైన అంశాలని అందువేత అప్రస్తుతాలని ఆయన వాదించారు.

సికిందరాబాద్‌లో నేటి నుండి దివాకర్ల గీతోపన్యాసాలు

సికిందరాబాద్, మే 28

అంజలీ టాకీస్ ప్రత్యక్షగల గీతా భవనంలో రేపటినుండి ఈనెల 31 వరకు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని గీతోపన్యాసాలు చేస్తారు. ప్రతి రోజూ సాయంత్రం 8.30 నుండి 8.30 గంటలవరకు శ్రీ సురంగంటి రంగాచార్యులు భగవద్గీత గురించి ఉపన్యసిస్తారు.

జూన్ 4 నుండి ఇంటర్ పరీక్షలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 28

ఇంతకు ముందు జరుగవలసిన ఇంటర్మీడియట్ సమిక పరీక్షలు ఇప్పుడు జూన్ 4వ తేదీనుండి జరుగుతాయని ఇంటర్మీడియట్ విద్యాబోర్డు కార్యదర్శి ప్రకటించారు

ఇంతకుముందు సవరించిన టైమ్ టేబుల్ కిందులోనే పరీక్షలు జరుగుతాయని జూన్‌నెల 8 9 11,12,14 28 తేదీలలో పరీక్షలు ఉన్నవని కూడా ప్రకటించారు.

జూన్ 2న 'శివాజీ' తపాలా బిళ్ళ విడుదల

న్యూఢిల్లీ మే 28 (పి.టి.ఐ)

భారతదేశ శివాజీ పట్టాభిషేక 300వ వార్షికోత్సవ సందర్భంగా ఉంచి తపాలా శాఖ జూన్ రెండవ తేదీన ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేస్తున్నది శివాజీ బొమ్మ గల 25 పైసల స్టాంపును మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ కోటపై విడుదల చేస్తారు.

తిరిగి చర్చలకై ప్రియగుప్త విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

కాలం పట్టవచ్చునని వివిధ రంగాల నుండి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రతిపాదిత రైలింపు నిషేధంలో రైల్వే అధికారులు లోగడ జారీఅయిన ఉత్తర్వులను కార్మిక మంత్రిత్వ శాఖ ఉపసంహరించుకొన్నది.

ముఖ్యమంత్రులకు మిశ్రా ధన్యవాదాలు

రైల్వే సమ్మె కాలంలో అలింపలేసిన "సహాయానికి మద్దతుకు" గాను రాష్ట్ర ముఖ్యమంత్రులకు, కేంద్రపాలిత ప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్లకు రైల్వేల మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా తన కృతజ్ఞత తెలిపారు.

"మీరు తూపిన శ్రద్ధాసక్తులే లక్షలాది అత్యవసర సరుకుల రవాణా సర్వీసులను నిర్వహించడం సాధ్యమైనందేదే కాదు" అని ఆయన వారికి తెలిపారు సమ్మె అనంతర సమస్యల పరిష్కారంలో కూడా మీ మద్దతు కొనసాగడం అవసరం అని ఆయన వారిని కోరారు

నిర్బంధితులకేసులపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం

సమ్మెకాలంలో అరెసు చేసిన రైల్వే పని వారి కేసులను పరిశీలించి, వారు తిరిగి పనిలో చేరడానికి అనుమతించే విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదలివేయడం జరిగింది.

వివిధ కేంద్రాలలో రైలుమార్గాలకు పరిశ్రమలకు కలిగిన నష్టం పూర్తి వివరాలు అందనిదే సమ్మెవల్ల రైల్వేలకు కలిగిననష్టం అచ్చితంగా చెప్పడానికి వీలు లేదు దెబ్బతిన్న పరికరాలు, రిజర్వాయర్ మరమ్మతులకు కొంతకాలం ఎలాగు పడుతుంది

"గైర్హాజరైన కాలానికి వేతనాల ప్రసక్తి లేదు"

కారణం ఏమైనప్పటికి, పనికి గైర్హాజరైన కాలానికి వేతనాలు చెలించే ప్రసక్తి లేదని రైల్వేల మంత్రి శ్రీ మిశ్రా స్పష్టం చేశారు. సమ్మెకాలంలో తమ డ్యూటీకి హాజరైన వారికి మాత్రం అధికారులు వేతనాలు చెలిస్తారు.

వారాలు డ్యూటీకి హాజరైనట్టుగా కాకాలాలు ఉండాలి.

ఈ విషయాలలో ఏమైనా వీలుఉంటే [illegible] అధికారులు, పర్యవేక్షకాధికారులు [illegible] తెలుసున్నది. వేతనాల [illegible] ఆలస్యమయే అవకాశం [illegible]. మొత్తం సిబ్బందిలో మూడవ వంతు మంది సమ్మెలో పాల్గ

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు

స్పెషల్ సర్కిల్ (ఫ్లడ్స్), ఎం సి హెచ్.

షార్ట్ టెండర్ నోటీసు

నెం. 8/74/ఫ్లడ్స్ సర్కిల్/ఎం సి హెచ్

క్రమ సం	పని పేరు	పని స్వభావము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	ధరావతు సైకం	పని పూర్తి చేయుటకు గడువు
1.	తుందర్‌నగర్ వెనకవద్ద రంగోలికిడికివరకు 8" వ్యాసం ఇంటర్ కనెక్టింగ్ సీవర్ (ఎస్. డబ్ల్యు డి) పైపులు వేయుట ఎల్. ఎస్. డి. 15/. డి 2850/. (వివరాలు లోపల చూడగలరు)				3 నెలలు

గమనిక:-

1. సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్ (ఫ్లడ్స్) ఎం. సి హెచ్ వర్కర్‌మహల్‌వారికి 5.6.1974 వ తేదీ 15.00 (బి.ఎస్.టి) గంటలవరకు స్వీకరింపబడును. మరియు టెండర్లు అదేరోజున 18.00 బి ఎస్ టి) గంటలకు తెరువబడును. టెండర్లకు సంబంధించిన (పరిమితులు పాటించుటకు అనుమతి నీయబడదు
2. పేర్కొన్నట్లు టెండరు డాక్యుమెంట్లు ఖరీదును మున్సిపల్ డిప్యూటీలో స్పెషల్ ఆఫీసరు, ఎం సి హెచ్ (కెపిటల్ హెడ్ ఆఫ్ ఎకౌంట్ "సి 3" క్రింద చెల్లించి సదరు రశీదును టెండరు డాక్యుమెంట్లకై పంపి దరఖాస్తు వెంట జతపర్చి పంపాలి.
3. పైనులు మరియు స్పెసిఫికేషన్లతో టెండరు డాక్యుమెంటును సూపరింటెండింగ్ ఇంజనీరు స్పెషల్ సర్కిల్, ఫ్లడ్స్). ఎం.సి హెచ్. సర్దార్ మహల్, బర్కిజాల్ దగ్గర, హైదరాబాదు-500002 కార్యాలయము నుండి 1974 జూన్ 3వ తేదీవరకు కార్యాలయపు వేళలో పొందవచ్చును.
4. ఏది కారణం చూపకుండా ఏ టెండరునైనా గాని లేదా అందలి భాగాన్నిగాని లేదా అన్ని టెండర్లను అంగీకరించే హక్కు లేదా తిరస్కరించే హక్కు టెండరును అంగీకరించే అధికారులకు గలదు.
5. ఎట్టి పరిస్థితులలోనూ టెండరు డాక్యుమెంటు ఖరీదు వాపసు చేయబడదు
6. పై టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు స్పెషల్‌సర్కిల్ ఫ్లడ్స్) ఎం.సి.హెచ్ సర్దార్‌మహల్ వారికి 1.6.1974లోగా చేరునట్లు పంపాలి. ఆ తేదికి తదుపరి వచ్చిన దరఖాస్తులు పరిశీలింప బడవు

సి సుధాకరరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు

స్పెషల్ సర్కిల్ (ఫ్లడ్స్) ఎం. సి హెచ్

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము
ఇన్వెస్టిగేషన్ అండ్ ప్లానింగ్ డివిజన్
తుడిబజార్, హైదరాబాదు-ఆం.ప్ర
తేది 21.5.74

టెండరు ప్రకటన నెం. 5/ఐఅండ్‌పి/74-75

దిగువ తెల్పిన పనులకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిస్టరై న కంట్రాక్టర్లనుండి స్పెషల్ ఆఫీసర్ చిరుదామాను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయమునకు సీలు చేయబడిన టెండర్లు 17-6-1974వ తేది మధ్యాహ్నం 3.30 గంటలవరకు కోరబడుచున్నవి. అదేరోజున సాయంత్రం 4-00 గంటలకు అభిలాషగల కంట్రాక్టర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇన్వెస్టిగేషన్ ప్లానింగ్ డివిజన్ వారికి టెండరు ఫారాలకై లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకొని టెండరు డాక్యుమెంట్లు ఖరీదును సేవింగ్స్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిటీ బ్రాంచి వర్క్స్ గదిలో హెడ్ ఆఫ్ ఎకౌంట్ III-8కు 31-5-1974వ తేదిలోగా డిపాజిట్ చేసి పొందిన సదరు రశీదును జతపర్చి పొందవచ్చును.

టెండరు షెడ్యూళ్ళను స్వచ్ఛంగానూ, తప్పులు లేకుండా వ్రాయాలి. తక్కువ టెండరును అంగీకరించుటకు స్పెషల్ ఆఫీసరుబాధ్యుడు కాడు. టెండరు షెడ్యూళ్ళను మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదువారి ఇన్వెస్టిగేషన్ అండ్ ప్లానింగ్ డివిజన్ ఇంజనీరింగ్ సెక్షన్ డ్రాయింగ్ బ్రాంచినుండి 15.6-1974వ తేదిలోగా పొంద వచ్చును.

క్రమ సం.	పని పేరు	అంచనా సైకం	2½% ధరావతు సైకం	పూర్తి చేయుటకు గడువు	టెండర్ ఖరీదు
1.	పత్రికానగరంలో ఉప్పుగూడా రైల్వేస్టేషన్ వరకు అస్ఫాల్ట్ రోడ్డు వేయుట	32,100/-	803/-	3 నెలలు	రు 5/-
2.	కాంద్రాయణగుట్టనుండి మైసారం వరకు డెబ్బితిన్న అస్ఫాల్ట్ రోడ్డు మెయింటెనెన్స్	32,000/-	800/-	డిటో	డిటో
3.	ఫీల్‌ఖానాలో డెబ్బితిన్న సి సి. రోడ్డుకు మరమ్మతులు	29,500/-	738/-	డిటో	డిటో
4.	యమాని డిస్పెన్సరీ నుండి దూద్‌బౌలి వరకు డెబ్బితిన్న అస్ఫాల్ట్‌రోడ్డు రికార్పెటింగ్	26,559/-	664/-	డిటో	డిటో
5.	పాలమ్‌రోడునుండి దూద్‌బౌలి వరకు ప్రసుతంగల మెటల్ రోడ్డుపై అస్ఫాల్ట్ కార్పెట్ వేయుట	26,500/-	663/-	డిటో	డిటో
6.	సిద్దికి గుట్టనదగ్గరనుండి 'జూ' రోడ్డు వరకు ప్రసుతంగల మెటల్ రోడ్డుపై అస్ఫాల్ట్ వేయుట	26 150/-	654/-	డిటో	డిటో
7.	కాంత్‌నగర్, మూసన్నపేట నుండి ఎ.పి.హౌజ్.బి. కాలనీ వరకు సి. సి. రోడ్డు నిర్మించుట	25,900/-	648/-	డిటో	డిటో
8.	హెచ్‌రోడు ఎదుట పుట్‌పాత్ పెట్రోల్‌పంపునుండిసికింద్రాబాద్ వరకు లో కాస్ట్ అస్ఫాల్ట్ రోడ్డు వేయుట	25,700/-	643/-	డిటో	డిటో
9.	ఫీల్‌ఖానాలో ఇంటి నెం. 16-1-882 నుండి 497 వరకు సి సి రోడు వేయుట	25,000/-	625/-	డిటో	డిటో
10.	సిదీఖాలేజి క్రాస్‌రోడు నుండి హుస్సేనీ ఆలంవరకు మహబూబ్.కి. మెహిందీ మీదుగా సి సి. రోడ్డు వెడల్పు చేయుట	25,000/-	625/-	డిటో	డిటో
11.	హనుమాన్ టెంపుల్ నుండి కజూతర్‌ఖానా వరకు ప్రసుతంగల మెటల్ రోడ్డుపై అస్ఫాల్ట్ కార్పెట్ వేయుట	24,700/-	618/-	డిటో	డిటో

సం/- ఎ. కె. మహిజన్, బి.ఇ.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
ఇన్వెస్టిగేషన్ అండ్ ప్లానింగ్ డివిజన్
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

దండకారణ్య అభివృద్ధిసంస్థ

అధ్యక్షుడు పదవీకాల పరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ, మే 28

దండకారణ్య అభివృద్ధి అథారిటీ అధ్యక్షులు డా. మనోమోహన్‌దాస్ పదవీకాల పరిమితి 1974, మార్చి 1వతేదీ నుంచి 1976, మే 28వతేదీ వరకు ఒక సంవత్సరంపాటు పొడిగించారు పునరావాస కల్పనలాంటి ఆరోపణల ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

మల్లి అమ్మకం

అక్టోబర్ నెలలో పోలీసు సేవలో ఎదురుగల నెం. 15.5.82 డబుల్ స్టోరీడ్ మల్లి అమ్మబడును.

ఉదయం 8-30 నుండి 12-00 గంటల మధ్య

సంప్రదించండి:

హబీబుల్లా

టెలిఫోన్ నెం: 42494

(IZRA)

ఇండియన్ నావీ

1.10.1974 నుండి 31.3.1975వ తేదీ వరకు గడువుకు దిగువ తెల్పిన కంటాక్టులకు ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్-చీఫ్, ఈస్టర్న్ నావల్ కమాండ్ విశాఖపట్నం వారిచే 25.6.1974వ తేది మధ్యాహ్నం 2.30 గంటల వరకు సీలు చేయబడిన టెండరు స్వీకరింపబడును టెండరు ఫారాలు మరియు సంబంధిత ఇతర సమాచారమును విశాఖపట్నం పొందవచ్చును.

టేన్‌పిత్యాయలి గోయార్డ్, విశాఖపట్నం:-

1. తాజా కూరగాయలు సరఫరా చేయుటకు విలువ రు 2,60 000/-
2. తాజా పండ్లు సరఫరా చేయుటకు మచూరు విలువ రు 1,50,000
3. తాజా బంగాళాదుంపలు సరఫరా చేయుటకు మచూరు విలువ రు 1,60 000/-
4. తాజా కలిపాయలు సరఫరా చేయుటకు మచూరు విలువ రు 70 000/-
5. మాంసం మరియు మాంసము కల్గిన సరఫరాకు మచూరు విలువ రు 6,50.000/-

బావి కంట్రాక్టర్ల ఆమోదిత జాబితాలో లేకట్టి వరమణ/వ్యక్తులు ఎకం టాకులకు ఇవ్వబడుతున్నారో సూచిస్తూ తమ దరఖాస్తులను ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ నావల్ కమాండ్, విశాఖపట్నం వారికి 10.6.1974వ తేదీలోగా [illegible]

విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్

టెండరు ప్రకటన

ఎం. ఎస్. టి.వై-టెటిని ఆర్. సి. సి జెట్టీకి మార్పిడికి అవసరమైన కంట్రాక్టర్లనుండి సీలువేయబడిన టెండర్లు నిర్దిష్ట ఫారంలో ఆహ్వానింపబడుచున్నవి అంచనా విలువ రు. 88 664/-అని చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్‌వారిచే 11.6.74వ తేది మధ్యాహ్నం 3.00 గంటలవరకు స్వీకరింపబడును. టెండరు అదేరోజున మధ్యాహ్నం 3.05 గంటల తదుపరి పోర్టు రయ్యే టెండర్ల సమక్షంలో టెండరు కమిటీచే తెరువబడును.

2. టెండరు ఫారాలను మరియు స్పెసిఫికేషన్లు పొందుటకు టెండరు ఫారాలు పెట్టుటకు రు. 10/- (పది రూపాయలు మాత్రమే)ల వంతునవలసియున్నవి అంచనా విలువ రు. 88 664/-అని చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్‌వారిచే 11.6.74వ తేది మధ్యాహ్నం 3.00 గంటలవరకు స్వీకరింపబడును. టెండరు అదేరోజున మధ్యాహ్నం 3.05 గంటల తదుపరి పోర్టు రయ్యే టెండర్ల సమక్షంలో టెండరు కమిటీచే తెరువబడును.

3. టెండరు పాలాలను మరియు స్పెసిఫికేషన్లు పొందుటకు టెండరు ఫారాలు పెట్టుటకు రు. 10/- (పది రూపాయలు మాత్రమే)ల వంతునవలసియే ఏరోజునైనా వైజాగ్ రీజనల్ అథారిటీ అండ్ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్ట్‌ట్రస్టు (రెవిన్యూ ఎర్నింగ్ సెక్షన్) వారి పేరిట చెల్లించి, పైనాన్షియల్ అథారిటీ అండ్ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందిన సదరురశీదు రసీదును టెండరు ఫారాలు వగైరాలకై పంపే దరఖాస్తులోనూ చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ వారికి అందజేయాలి దరఖాస్తులో స్పష్టంగా (i) ఏ పనికి తమ పేరు చెల్లించారో ఆ పని పేరు (ii) టెండరు దేయాలని అభిలషించే కంట్రాక్టరు పేరు (iii) అతని చిరునామాను పేర్కొనాలి.

3. టెండరుఫారాలకొరకు మనియార్డర్ ద్వారా పంపిన పక్షంలో ఏ పనికొరకు టెండరుఫారాలు కావాలో ఆ పని పేరును ఎం. ఓ. కూపనులో స్పష్టంగా పేర్కొనాలి స్పష్టంగా వివరాలనుపొందుపర్చనిపక్షంలో పలితంగా టెండరు కాగితాలు ఇవ్వబడవు దీనికై పోర్ట్‌ట్రస్టు బాధ్యత వహించదు.

4. టెండర్లను తెరువటకు నిర్దిష్టయింపబడిన తేదీన టెండరు కాగితాలు ఇవ్వబడవు.

5. అభిలాషగల టెండరరు, గత మూడు సంవత్సరాలలో రు 87,000/-లకు తక్కువగాని ఇట్టి పనులను దేనినలు ఖుజూరును పొందువర్సాలి. ఈ సమాచారాన్ని టెండరు ఫారాలకై పంపే దరఖాస్తునెంట జతపర్చాలి. లేనిచో టెండరు కాగితాలు ఇవ్వబడవు చెలించిన సైకం రాపను ఇవ్వబడదు.

6. పై తెల్పినవేగాకుండా, ఎదేకారణం చూపకుండా టెండరు కాగితాలను నిరాకరించుటకు చీఫ్ ఇంజనీరుకు హక్కు గలదు.

చీఫ్ ఇంజనీరు

చేనేత అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు సంకల్పం

హైదరాబాద్ మే 28 (పి.టి.ఐ)

చేనేత కార్మికులకు ఏకరీతిలో చేతనాలను రూపొందించే దిశలోనూ అఖిల భారత చేనేతతోడు పరిశీలించడం తగునని ఆంధ్ర పరశీ ముఖ్యమంత్రి శ్రీ జె చెంగయ్యరావు సలహా ఇచ్చారు.

ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి ముఖ్య మంత్రి (పొరంభోపన్యాసం చేశారు. చేనేత కార్మికులు సహకార రంగములో ఉన్నవారా లా లేనివారైనా లా అందరికీ సరిసమాన చేతనాలు,సమర్థతం పొందుటకు పని ఉండేలా చూడటం తగునని. రిజిస్ట్రార్యాలు సహాయంతో చేనేతసహకార సంఘాలను సమర్థవంతం చేయడం కష్టమైన పని కాదని సహకార రంగంలో లేని చేనేత కార్మికులకై (పభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడం ఉపయోగకరం కాగలదని చేనేత అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర (పభుత్వం సంకల్పించినదని ముఖ్యమంత్రి తెలిపారు

రాష్ట్రంలో చేనేత కార్మికులకు కనీస వేతనాన్ని అభి పరిచయడానికి (పభుత్వం కృషిచేస్తున్నదని తమదృష్టంగా ఒక పథకాన్ని వెనిసిపెట్టినదని దానిసిపారిసుంకోసం పభుత్వము నిరీక్షిస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు

చేనేత వస్త్రాల ఉత్పత్తిని విక్రయాన్ని అభివృద్ధిపరచడానికి గడేటు పథకం కొంత వరకు ఉపయోగపడుతున్నమాట నిజమైనా చేనేత పరిశ్రమ తగినేటు పథకాలు పెట్టి అభివృద్ధి పడి ఉండటాన్ని తగ్గించాలని గడేటుగా ఇవ్వడానికి నిర్దేశించిన నిధులను చేనేత అభివృద్ధికి చేనేత కార్మికుల సంక్షేమానికి వినియోగించవచ్చని అయన అభిప్రాయపడినారు

నూలు ధరలు అధికంగా ఉండడం అప్పుడప్పుడు ఎక్కువ నెలందు నూలు కొంత పెరుగుతుండటం చేనేత కార్మికులకు బాధించడం; దానికుండడానికి నిరుద్యోగానికి కారణమని చేనేత వస్త్ర నిల్వయానికి కూడా ఆగిపోవడం మార్కెటింగ్ కొరకాలు లేనని ముఖ్యమంత్రి అన్నారు

నూలుధరను సరిచేయడానికి నూలు ఉత్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రాలకు నూలు సరఫరా జేయడానికి జే నే తబోర్డు శ్రద్ధతీసుకోవాలని శ్రీ చెంగయ్యరావు సూచించారు నూలు ఉత్పత్తికన్నా వినియోగం ఎక్కువగా ఉన్న ఆంధ్ర పదేశ్ వంటి రాష్ట్రంలో కొత్తమిల్లులను ఏర్పరిచాలని అయన అన్నారు

సారా ఉత్పత్తిపై నిఘా

ఏర్పాటుకు విజ్ఞప్తి

హైదరాబాద్, మే 28 (ఏ ఎన్ ఎన్)

సారాఉత్పత్తిపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని మద్యనిషేధసంఘం కార్యదర్శి శ్రీ జి మాణిక్యరావు రాష్ట్ర (పభుత్వానికి విజ్ఞప్తి చేశారు

లోగడసూర్యాపేటలో జరిగిన తర్వాత సారా సమాచారంపై వివరాలను (పభుత్వానియమించిన కమిషన్ గతసంవత్సరం సమర్పించిన వివేదికలో ఆరోగ్యశాఖవారు పరిశీలించినతరువాతనే సారాయిని కంట్రాక్టర్లకు సరఫరాచేసే ఏర్పాటు చేయాలని దేనినిసిఫార్సుచేసారుగానీ కలిసారా సరఫరా దేనినిటు రద్దుచేయాలని కంట్రాక్టర్ల ప్రయోజనాలు చేసిన సిఫార్సును ఇంతవరకు అమలుచేయనిందుకు శ్రీ మాణిక్యరావు విచారం వ్యక్తం చేశారు

ఇటువంటి సమాచారాలు సంబంధించి సర్వుడు మృతులకుటుంబాలకు అరికి సహాయం చేసి అంతటితో సరిపెట్టుకోకుండా (పభుత్వం ఈ సిఫార్సులు అమలుచేసే విషయంలోకూడా శ్రద్ధవహించాలనీ పరిస్థితి తర్కలు గైకొన్నప్పుడే ఇటువంటి సమాచారాలు జరగకుండా నిరోధించవచ్చని శ్రీ మాణిక్యరావు అన్నారు

తల్లాఎత్తయిత సూచించిందెందో పైన కలిసారా సరఫరాచేసిన కంట్రాక్టర్ పైన కఠినచర్య గైకొనాలని అయన విజ్ఞప్తి చేశారు.

31న లేబర్ ఫోరమ్ సమావేశం

హైదరాబాద్ మే 28

ఈనెల 31వ తేది సాయంత్రం 5.45 గంటలకు ద్వారకా హోటలు (రెండవ అంతస్తు లో లేబర్ ఫోరమ్ సమావేశం జరుగుతుంది

"సత్యాలు జాతీయపై మారుతోరియమ్ అవసరమా? అను అంశంపై ఐ.ఎల్.టి డి కంపెనీ మాజీ డైరెక్టర్ శ్రీ ఆర్. రామానందరావు సమర్పించే ప్రాథమికోపన్యాసంపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది

విత్తనాల కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయం

నగరానికి తరలించాలని రైతుల విజ్ఞప్తి

హైదరాబాద్ మే 28 (పి టి ఐ)

విత్తనాల కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడనుండి హైదరాబాదుకు మార్చాలన్న నిర్ణయాన్ని తిరుగదోడవాలనీ, అనుకున్న పథకం తుదిరూపాన్ని అమలు జరుపాలని మేనేజింగ్ డైరక్టర్ ఉత్పత్తిదారు సిన్న కేంద్ర వ్యవసాయాధికారి సహాయ మంత్రి శ్రీ ఏ. పి షిండేకు విజ్ఞప్తి చేశారు

విత్తనాల కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరక్టర్ సరఫరాచేసే ఈ రైతులు సిన్న కేంద్ర మంత్రికి సమర్పించిన మెమొరాండంలో ఇతర కార్యాలయాలన్నీ రాష్ట్ర రాజధానిలోని ఉన్నందువల ఈ కార్యాలయాన్నికూడా రాష్ట్ర రాజధానికితరలించడం వల్ల సమన్వయం సౌలభ్యం కలుగుతుందని వివరించారు.

తెలుగు మహాసభల కార్యక్రమ రచనకు ఉపసంఘం

హైదరాబాద్, మే 28 (పి టి ఐ)

(ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాన్ని రూపొందించడానికి ఈ మహాసభల కన్వీనర్ విద్యాశాఖామంత్రి శ్రీ మండలి కృష్ణారావు ఒక ఉపసంఘాన్ని నియమించారు

మాజీమంత్రి శ్రీ ఎన్ వి. రావు ఈ ఉపసంఘానికి అధ్యక్షులు వోరుకూరి రాంబాబుగారు కన్వీనర్ రాష్ట్రసాహిత్య అకాడమి కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి శ్రీరాజ్యంసిన్హా తెలుగు అకాడమి డైరెక్టర్ శ్రీ పి ఎస్ ఆర్ అప్పారావు. డాక్టర్ కె దివాకర్ కృష్ణమూర్తి, డాక్టర్ కె సీతారామరావు, శ్రీ ఎస్. వి ఎస్ ప్రసాదరావు, శ్రీ ఎ ఆర్. కృష్ణ, శ్రీ మతి స్వర్ణలక్ష్మి ఆంధ్ర మహిళాసభ శ్రీ వె అంజనేయులు తెలుగుభాషాసమితి డాక్టర్ కృష్ణమూర్తి. శ్రీ బి ఎ వి రెడ్డి శ్రీ కృష్ణబాబా. శ్రీ గులామ్ యాసిన్, శ్రీ జె బాపారెడ్డిలను ఈ ఉపసంఘంలో సభ్యులుగా నియమించారు.

విదేశాలలో తెలుగుభాష తెలుగు సంస్కృతుల వికాసానికై కృషిచేస్తున్న వ్యక్తులు సంస్థల చిరునామాలను ఈ ఉపసంఘం సేకరిస్తుంది. మహాసభలప్పుడు కార్యక్రమాలలో ఒక భాగాన్నికూడా ఈ సంఘం పరిస్తుంది

పేరుబొట్లపాలెం కేసు:

ఎక్కువకాలంపట్టేలో తంత్రవ్యాకం పనులుచేపట్టడం పొరపాటని రామయ్యర్ వాఙ్మూలం

(ఆంధ్రభూమి (పతినిధి)

హైదరాబాద్, మే 28

బాగాల్పువసాగర్ కాలువలక్రింద లోతు తవ్వకపనులు, కాస్ మేర నీపనులూ పూర్తిచేయడానికి మూడుసీజన్లులేదా అంతకు మించి పట్టవచ్చు కాబట్టి "నిధులపరిస్థితి ఎలా ఉన్నప్పటికీ" ఆ పనులన్నీ కొనసాగించాలని (పభుత్వం నిర్ణయించడం (1971 జూన్ 30 వరకు) పొరపాటేనని తాను అభిప్రాయపడుతున్నట్లు అర్థిక వ్యవహారాల మాజీసంచాలకుడు (ప్రొజెక్టులు) శ్రీ ఎస్. రామయ్యర్ చెప్పారు.

పేరుబొట్లపాలెం పథకం నిర్వహణలో అక్రమతనకలు జరుగాయనే ఆరోపణలపై దర్యాప్తు జరుపుతున్న అడ్డాడి కృష్ణస్వామి కమిషన్ సమక్షంలో నిన్న జస్టిస్ రామయ్యర్ పై విధంగా చెప్పారు.

నిధులపరిస్థితి గురించి తనకు సమాచారం అందజేయలేదని అయన చెప్పారు.

లోతు తవ్వకం పనులలో కొరతలను పూర్తిచేయడానికిగాను. సవరించిన అంచనాల ఆమోదంలోగా, కొత్తగా టెండర్లు పిలవాలనే (పతిపాదనకు తాను అంగీకరించినట్లు కమిషన్ అడిగిన (పశ్నకు సమాధానమిస్తూ అయన చెప్పారు.

"టెండర్లు పిలిచేటందు సవరించిన అంచనాల మంజూరీ పొందడం అవసరమని భావించడం లేదని కూడా అయన చెప్పారు,

సవరించిన అంచనాలకు ఆమోదం పొందడం సంగతి అలాఉంచి, అ సలు అంచనాలు లేక సవరించిన అంచనాలు లేకుండానే అత్యవసర పనులను చేపట్టిన ఉదంతాలు చాలా ఉన్నాయని అ యన చెప్పారు.

"ఆర్థిక సలహాదారుగా నా పరిధిలో లేని అంశం కాబట్టి" అతోత్కృష్టమైన పనులు అత్యవసరమైనవా అనేవిషయాన్ని తాను చెప్పలేనని అయన అన్నారు.

ఆర్థిక శాఖలో పాలనాధికారి నిధులు లభించగలవా అనే విషయాన్ని తాను పరిశీలించే అవసరంలేదని అయన చెప్పారు.

పరిస్థితులు మారినదృష్ట్యా ఇతరత్రా పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసమని (పభుత్వానికి తాను అభిప్రాయపడినట్లు అర్థిక వ్యవహారాల మాజీసంచాలకుడు (ప్రొజెక్టులు) శ్రీ ఎస్. రామయ్యర్ చెప్పారు.

పరిస్థితులు మారినదృష్ట్యా ఇతరత్రా పథకాలకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసమని (పభుత్వానికి తాను అభిప్రాయపడినట్లు అర్థిక వ్యవహారాల మాజీసంచాలకుడు (ప్రొజెక్టులు) శ్రీ ఎస్. రామయ్యర్ చెప్పారు.

తాను పదవీ విరమణ చేసేనాటికి పథకం పురోగతి ఎలా ఉన్నదనే విషయాన్ని తాను వివరించలేనని అయన చెప్పారు.

పథకం పురోగతి గురించి తాను ఎప్పటికప్పుడు నివేదికలు పంపేవార

యూరోపియన్ యూనియన్ మార్కెట్ పరిశీలన

భారత యూరప్ ఉమ్మడి మార్కెట్ కమిషన్ సమావేశంలో చటోపాధ్యాయ సూచన

బ్రస్సెల్స్, మే 28 (పి.టి.ఐ)

భారతదేశానికి యూరప్ రాష్ట్రాలకూ మధ్య పరస్పర లాభదాయకమైన సంబంధాల ఏర్పాటుకు భారత-యూరప్ ఉమ్మడి మార్కెట్ రాష్ట్రాల సంయుక్త కమిషన్ దోహదం చేయగలదని బెంగాల్ సి.పి.ఎం. నేత చటోపాధ్యాయ అభిప్రాయం ప్రకటించారు.

కమిషన్ తొలిసమావేశంలో నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ ఆయనపైవిధంగా అభిప్రాయం ప్రకటించారు.

భారత దేశానికి యూరప్ ఉమ్మడి మార్కెట్‌కు మధ్య సహకారం కేవలం ప్రస్తుత ఎగుమతి, దిగుమతుల సాయికి పరిమితం కారాదని, వనరుల సహకారానికి అవకాశం కలదని తన వంగాలేమి ఉన్నాయో పరిశీలించాలని శ్రీ చటోపాధ్యాయ సూచించారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్ రాష్ట్రాల ప్రతినిధులు, భారత దేశ ప్రతినిధులు హాజరవుతున్న ఆ సమావేశం భారతీయ వస్తువుల ఎగుమతుల సమస్యలను పరిశీలిస్తుంది.

ఐదు పత్రికలపై వచ్చిన ఫిర్యాదులు: ప్రెస్ కౌన్సిల్ తీర్పు

న్యూఢిల్లీ, మే 28 (పిటిఐ)

తిరునండి వెలువడే ఉర్దూ దినపత్రిక జమయుత్ పైస్ గత సంవత్సరం మే 25వ తేదీన మక్కల్ మజారిబాగ్ కెబాద్ పూనా అనే శీర్షికతో ఒక వ్యాసాన్ని ప్రచురించడంపై దిల్లీపాలనా మండలివారు చేసిన ఫిర్యాదుపై ప్రెస్ కౌన్సిల్ తీర్పుకనూ ఆ పత్రికలో అచ్చువేయడం ప్రాస్తున్నందుకు తమ విచారాన్ని వ్యక్తంచేసింది. ప్రచురించబడిన వ్యాసంలోకం కొన్ని అంశాలు పత్రికా సంప్రదాయాలకు అనుగుణంగా లేవని ప్రెస్ కౌన్సిల్ పేర్కొన్నది.

అభ్యంతర కరమైన ఈ వ్యాసాన్ని గురించి ఆ పత్రికాసంపాదకునికి వ్రాయగా దానిలో ఉపయోగించిన భాష వ్యక్తంచేసిన అభిప్రాయాలకు తన విచారాన్ని వ్యక్తం చేసూ పత్రిక ప్రచురణ ఆగిపోయినదని ప్రెస్ కౌన్సిల్‌కు తెలియజేశారు. పత్రిక ప్రచురణ లేనందున ప్రెస్ కౌన్సిల్ ఫిర్యాదును ఆమోదించరం తప్ప ఏవి తర్యను తీసుకొనలేకపోయింది. తన విచారాన్ని వ్యక్తం చేసింది.

ఇతియానామడి నెలవడే ఉర్దూ దినపత్రిక భారత దర్పణ్ సంపాదకుని ప్రచురణపై వచ్చిన ఫిర్యాదు ప్రెస్ కౌన్సిల్ దృష్టం 13వ సెక్షన్ పరిధిలోలేదని కౌన్సిల్ కొట్టివేసిందని ఈ పత్రిక ప్రచురణార్థం ఆదుకర్ పాలోలను పత్రికా సంపాదకుడు (ప్రస్తుత ఫలితం పలేదనేది అభిప్రాయం) ప్రచురణకు సంబంధించిన పొరపాటు వ్యాసాలు తిప్పి పంపక పోవడం పత్రికా సంప్రదాయాన్ని అనుసరించి దోషమేనని ప్రెస్ కౌన్సిల్ అభిప్రాయపడింది.

తొంబాయినుండి వెలువడే ఇంగ్లీషు వారపత్రిక 1973 మార్చి 17, ఏప్రిల్ 21న ప్రచురించిన మహిళల చిత్రాలు రెండు అసభ్యంగా ఉన్నాయని వచ్చిన ఫిర్యాదును పరిశీలించి 1972 జూలై లో తాము ఇచ్చిన తీర్పు దీనికి వర్తిస్తుందని ప్రెస్ కౌన్సిల్ పేర్కొన్నది.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal. Editor: Gora Sastry

కువైట్ దుర్ఘటనలో ఆరుగురి మరణం

కువైట్, మే 28 (పిటిఐ)

సౌదీ కువైట్ సరిహద్దులో ప్రతికి జయపడినవారికోసం రక్షక బృందాలు మొన్న రాత్రంతా గాలించాయి. ఈ సంఘటనలో కనీసం ఆరుగురు మరణించారు.

మరో 14 మంది జాడ తెలియలేదని పత్రికా ప్రకటన పేర్కొన్నది. అయితే వీరు సజీవంగా ఉన్నట్లు భావిస్తున్నారు.

మొన్న తెల్లవారజామున విధ్వంసమైన కువైట్ విమానాశ్రయంలో ఉన్న భవనం కూలింది. ఈ దుర్ఘటనలో నిండుగా మునిగింది ఉంటారని మొదట భావించారు.

ఈ సంఘటనలో ఆరుగురు మరణించినట్టూ, 25 మంది గాయపడినట్టు, మరో 14 మంది జాడ తెలియనట్టు, ప్రభుత్వం తెలియజేసింది.

సంగారెడ్డి మత్స్య పారిశ్రామికుల సంఘం

సంగారెడ్డి, మే 28

సంగారెడ్డి మత్స్య పారిశ్రామికుల సహకార సంఘం కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు: శ్రీ కె సత్యయ్య, ఉపాధ్యక్షుడు బి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్ బాలరాజ్, సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్. వెంకటస్వామి, కోశాధికారి శ్రీ ఎమ్. ప్రభాకర్.

సభ్యులు: శ్రీయుతులు బి సత్యయ్య, కె రామస్వామి, కె మల్లిందర్, జి. బాలయ్య జి. నర్సింహులు, కె. ఎక్కయ్య

భార్యను, కొడుకును చంపి ఆత్మహత్య

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తపేట, మే 28

గండేరి కొత్తపల్లిలో ఒకరు ఇటీవల తన భార్యను, కొడుకునుచంపి ఆత్మహత్య చేసుకున్నాడు.

వివాహిత అయిన వ్యక్తి 65 సంవత్సరాలు తన భార్య సీతమ్మ (55) కుమారుడు సోమయ్య (25) ఇద్దరినీ తుదిగా మే 21వ తేదీ రాత్రి గొడ్డలితో హత్య చేశాడు. ఆదే రాత్రి తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాల కారణంగా ఈ హత్యలు ఆత్మహత్య జరిగినట్టు తెలుస్తున్నది. ముగురి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం పంపారు. ఈ గ్రామం కొత్తపేటకు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

ఫ్రెంచి ప్రధానిగా చిరాక్ నియామకం

పారిస్, మే 28 (ఎ ఎ ఫ్.)

ఫ్రెంచి ప్రధానిగా జాక్వెస్ చిరాక్‌ను నియమిస్తూట్టు అధ్యక్షుడు గిస్కార్ నిన్న ప్రకటించారు.

గిస్కార్ నిన్న మధ్యాహ్నం పదవీ బాధ్యతను స్వీకరించిన అనంతరం రాజీనామా చేసిన మేస్మర్ మంత్రివర్గంలో చిరాక్ సభ్యుడుగా ఉన్నారు. ఆయన వయస్సు 41 సంవత్సరాలు.

మార్కిలో సమష్టి వ్యవసాయ క్షేత్ర సంస్థ ప్రారంభం

బాలాయఖేడ్, మే 28

బాలాయఖేడ్ సమితిలోని మార్కి గ్రామ "సమష్టి వ్యవసాయక్షేత్ర సంస్థ"కు జిల్లా కలెక్టర్ శ్రీ మహ్మదీ మహమూద్ అలీ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కలెక్టర్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ సంస్థవల్ల సర్వతోముఖ రావడానికి సభ్యులందరు కష్టించి పనిచేయాలని, విజయితీతో వ్యవహరించాలని అన్నారు.

బస్ కండక్టర్లుగా లైసెన్సు కలవారి భర్తీకై అభ్యర్థన

ఆర్.టి.సి. ముందు ధర్నాకై నిర్ణయం

హైదరాబాద్, మే 28 (ఎ.ఎన్.ఎన్.)

బస్సు కండక్టర్ల లైసెన్సు కలిగిఉండి నిరుద్యోగులుగా ఉన్నవారు దాదాపు మూడు వందల మంది ఒక కార్యాచరణ కమిటీని ఏర్పరచుకున్నారు. ఎస్.ఎన్.ఆర్.టి.సి. కండక్టరును రిక్రూట్ చేసుకోవడంలో తమ లైసెన్సు కలిగి ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వడంలేదని కేవలం విద్యా యోగ్యతలను బట్టి రిక్రూట్ చేసుకుంటున్నదని వీరు ఫిర్యాదు చేస్తున్నారు.

ఆర్.టి.సి. బస్ కండక్టర్ల ఉద్యోగాలకు లైసెన్సుకలవారినే రిక్రూట్ చేసుకోవాలని బస్ కండక్టర్లను భర్తీచేయడంలోకల అవినీతి పదతులపై దర్యాప్తు జరగాలని ఈ కార్యాచరణకమిటి కోరుతున్నది.

ఆర్.టి.సి. ప్రధాన కార్యాలయంముందు ఎండాయిమిట్ ఎక్స్‌చేంజి ముందు ధర్నా జరుపడానికి కార్యాచరణకమిటి నిర్ణయించుకున్నది.

నేడు రాష్ట్రపతి ఢిల్లీరాక

మద్రాస్, మే 29 (పి. టి. ఐ)

రాష్ట్రపతి వి.వి.గిరి మద్రాస్‌లో రేపు ఉదయం వరకు ఉంటారు. తొలి కార్యక్రమాన్ని అనుసరించి రాష్ట్రపతి ఈ ఉదయం ఇక్కడి నిర్వహించనున్నది. సవరించబడిన కార్యక్రమాన్ని అనుసరించి రేపు ఉదయం ఐ ఎ ఎస్. విమానంలో ఆయన ఢిల్లీ వెళ్తారు.

సాగర్ ఎడమకాలువను నందిగామకు మళ్ళించడం ఖమ్మంజిల్లాకు అన్యాయం

గోదావరిజలాల పంపిణీలో తెలంగాణా ప్రయోజనాలను కాపాడాలని అనంతరెడ్డి సూచన

హైదరాబాద్, మే 28

ఈనెల 17వతేదీన హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణా ప్రాంతీయకార్యక్రమసమితి సదస్సులో హైదరాబాద్ ఇంజినీర్ సంఘాధ్యక్షుడు శ్రీ కె అనంతరెడ్డి ఈ క్రింది విధంగా ప్రసంగించారు.

గోదావరి నదీజలాల పంపిణీ గురించి ట్రిబ్యునల్ పరిశీలన జరుపుతున్నకాలంలో ఈ పదస్సును ఏర్పాటుచేయడంఎంతయినా సమయితం కాబట్టి తెలంగాణా ప్రాంతీయ కార్యక్రమసమితి నిర్వాహకులకు అభినందనలు తెలుపడం ప్రథమ కర్తవ్యంగా పరిగణిస్తాను.

పోతంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర పథకాలు ప్రాతిపదికగా తెలంగాణా ప్రజలు ప్రత్యేకించి వల్లగొండ, కరంగల్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్‌జిల్లాలవారు న్యాయబద్ధమైన తమ వాటాన్ని ట్రిబ్యునల్‌కు వివరించడం ముఖ్యావసరం.

కృష్ణానదీజలాల పంపిణీపై ట్రిబ్యునల్ ఆవారు వెలువడింది. ఎవైనా సాంకేతిక కారణాలదృష్ట్యా జూరాల ప్రాజెక్టు పథకం సాధ్యంకాదనుకున్నా 17పాయింట్ 8 టి.ఎం.సి. అదుగుల నీరు తెలంగాణాలో వినియోగం కాగలదని ట్రిబ్యునల్ ఆశాభావం వెలుబుచ్చింది. జూరాల ప్రాజెక్టు పథకానికి ట్రిబ్యునల్ అనుమతి మంజూరు చేసి దాదాపు ఐదుకూపాయిలు గడచినా, పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు సత్వరచర్యలు ప్రారంభించనే లేదు. ట్రిబ్యునల్ ఇంతవరకు అంగీకారం తెలపనప్పటికీ, శ్రీశైలంవద్ద రామపాద సాగర్ నిర్మాణానికై సత్వరచర్యలు చేపట్టే నిమిత్తం పి దబ్బుడి డి పి ఆర్ లను రెండు మంజూరు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ ఎడమకాలువ వ్యవసాయం గత 18 సంవత్సరాలుగా స్థిరమంగా లేదు పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వంలో చీఫ్ ఇంజినీర్ పదవిలోనుండి రిటైర్ అయిన శ్రీ యం యస్. సీతారామారావు, ఆంధ్ర పదేశ్ మాజీ చీఫ్ ఇంజినీర్ శ్రీ కె.రామస్వామి, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో సూపరింటెండింగ్ ఇంజినీర్ పదవినుండి రిటైర్ అయిన శ్రీ ఇ విఠలరావు వేర్వేరు జారీచేసిన ప్రకటనద్వారా ఈ విషయం ధృవపడుతున్నది. నాగార్జున సాగర్ ఎడమ కాలువను పాలేరు రిజర్వాయర్‌లో కలపకుండా పదిమూడు అడుగుల కిందికి తీసుకువెళ్ళారంటే ఖమ్మం జిల్లాలో విస్తృత ప్రాంతాల ప్రయోజనాలనుకాదని నందిగామ తాలూకాకు నీటి పారుదల సౌకర్యం కల్పించడానికి అలా చేశారని తూడు ఉద్దేశ సమర్థనం ఏర్పడింది. నందిగామ ప్రాంతానికి కాలువ త్రవ్వినపడం అత్యంత వ్యయప్రయాసతమయి వస్తుంటికి, 17వ ఉపకాలువద్వారా ఈ పతి పాదనను ప్రభుత్వం అంగీకరించేట్లు కృషిచేయడంలో స్వప్రయోజనపరులే చివరకు గెలిచారు. అందువల్ల ప్రజాధనం అనవసరంగా అత్యధికమేకాక, నాగార్జున సాగర్ ఎడమ కాలువద్వారా సాగు జరగవలసిన తెలంగాణా పేద ప్రజల భూములు ఎడారికోసమని స్వాధీనపరచుకోబడుతున్నాయి.

ఈకారణాలదృష్ట్యా తెలంగాణా పాంతీయ కార్యక్రమసమితి ఆంధ్ర పదేశ్ ప్రభుత్వానికి ఈక్రింది విధంగా విజ్ఞప్తి చేయాలని కోరిస్తున్నాను.

(1) పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం 1954లో జారీచేసిన సంయుక్త నివేదిక లోని వరతులకు విరుద్ధంగా నందిగామ ప్రాంతానికి ప్రత్యేకంగా కాలువ త్రవ్వడం పథకంపై ప్రాథమిక [illegible] ప్రజాధనాన్ని వృ[illegible] గురించి దర్యాప్తు నిర్వహించాలి. (2) నందిగామ ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యం కల్పించడం కోసం 17వ ఉపకాలువ ద్వారా ప్రత్యేక కాలువ త్రవ్వకం ప్రతిపాదనకు స్వస్తిచెప్పి, అక్రమంగా నిర్మింపబడుతున్న ఆకాలువ కోసం తెలంగాణా పేద ప్రజల భూములను స్వాధీనం చేసుకోకుండా జాగ్రత్తపడాలి. (3) 1954 సంవత్సరంనాటి ఉభయ రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నివేదికకు అనుగుణంగా 19వ ఉపకాలువ ద్వారా మాత్రమే నందిగామ ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యం కల్పించాలి. (4) పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రముఖ ఇంజనీరు 1969 జూలై 26వ తేదీ జారీచేసిన పత్రికలో సూచించినట్టు పాలేరు రిజర్వాయర్ నుండి ఎగువ కాలువ త్రవ్వించడానికి చర్యలు ప్రారంభించాలి.

అంతేకాకుండా జూరాల ప్రాజెక్టుగురించి పాతమిక పరిశీలన, సర్వే, అంచనాల తయారీ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్ట, పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లు తెలంగాణాలో సుమారు 80 లక్షల ఎకరాలకు గోదావరినీటిని చేరవేయడం కోసం ట్రిబ్యునల్‌ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కోరాలని శ్రీ అనంతరెడ్డి తన ప్రసంగంలో చెప్పారు.

పాత అంజనాపురంలో రైతు సదస్సు నిర్వహణ

ఎర్రెంపు, మే 28

ఎర్రెంపు సమితిలోని పాత అంజనాపురములో ఈనెల 22వ తేదీన "రైతుసదస్సు" జరిగింది. ఖమ్మం జిల్లా వ్యవసాయ కాలువ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కాంతారావయ్య దీనికి ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ ఎమ్. రామారావు సదస్సుకు అధ్యక్షత వహించారు.

మొక్కల సంరక్షణ విభాగం సహాయాధికారి శ్రీ సి. శ్రీనివాసరావు ఈ సదస్సులో మాట్లాడుతూ, సమితి ప్రాంతం రైతులు ముఖ్యంగా సింగరూపాలెం ప్రాజెక్టు అయకట్టు దారులు, కరీవ్ పంటకాలంలో అధిక రాబడి వంగడాల సాగుకు అనుసరించవలసిన విధానాలను వివరించి చెప్పారు.

సమితి ప్రాంతానికి చెందిన దాదాపు మూడువందలమంది రైతులు ఈసదస్సులో పాల్గొన్నారు.

బి. పి. ఆర్. ఓ. శ్రీ వై. వి. రామిరెడ్డి స్వాగతం చెప్పగా, గ్రామాభివృద్ధి అధికారి శ్రీ కె. నర్సయ్య పరిచయం వందన సమర్పణ జరిపారు.

నవరస నట బృందం సమర్పించు
మాలపల్లి (జీవ నాటకం)
ప్రతిరోజూ సాయంత్రం 7 గంటలకు జూన్ 8వ తేదీ వరకు ఆంధ్ర విద్యాలయ హైస్కూలు (చిక్కడపల్లి హైదరాబాద్) ఆవరణలో 12 రంగస్థలాలు, 60 దృశ్యాలు 50 నిమిషాల నిడుపుగల ప్రయోగాత్మక సంగీత నృత్య నాటకము.
దర్శకుడు: ఎ. ఆర్. కృష్ణ
టిక్కట్లు రూ. 3,2,1
ఫోన్; 68144
(Kachi)

ధాన్యాలలోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టేట్టు ఉద్యమం

వామపక్షాలకు చంద్ర రాజేశ్వరరావు సూచన

న్యూఢిల్లీ, మే 28 (పిటిఐ)

గత సంవత్సరంనలో మన్నీ ఆహార ధాన్యాల సేకరణలో గణాధిపత్యం వహించేట్టు ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చే నిమిత్తం వామపక్ష పార్టీలు సమష్టిగా ఉద్యమం జరపాలని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి తంద్ర రాజేశ్వరరావు సూచించారు.

నూతన పదకం పేరిట "భూ స్వాములకూ, అక్రమ విత్త వర్తకులకూ లొంగిపోయే విధానాన్ని" ప్రభుత్వం అనుసరిస్తున్నదని, కొరత రాష్ట్రాలలో ప్రయివేటు వోకు వ్యాపారులు అమ్మవలసిన ధరను క్వింటాల్ గోధుమకు 150 రూపాయలుగా నిర్ణయించేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారని ఆయన అన్నారు.

ఆహారధాన్యాలవోకుత్వాపారాన్ని స్వీకరించాలనీ, చౌక డిపోలద్వారా సామాన్యులకు బాటని సరఫరా చేయాలనీ కోరుతూ వామపక్షపార్టీలు సంయుక్తంగా ఉద్యమం జరిపితే, ప్రభుత్వం దానిని ప్రతిఘటించ జాలదని ఆయన అన్నారు.

ధరలు పెరుగుదల, ఆహార ధాన్యాల కొరతవల్ల ఏర్పడిన పరిస్థితి పరిశీలనకు నిన్న ఏర్పాటుచేసిన వామపక్షపార్టీల సమావేశం జాయిదాపడడంవల్ల ఆయన విచారం ప్రకటించారు. కనీసం జూన్‌లోనన్నా ఆ సమావేశం జరగగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

అగ్నిగుండాల ప్రాజెక్టు కార్మికులకు అదనపు భత్యం

హైదరాబాదు, మే 28

హిందూస్థాన్ రాగి ఉత్పత్తి వ్యవసాయాల లిమిటెడ్ కంపెనీ (బందరమొటు) నిర్వహిస్తున్న అగ్నిగుండాల రాగి సీసము ఉత్పత్తి ప్రాజెక్టుకు చెందిన ఉద్యోగుల సంఘం ఆరు కోర్కెలు కోరింది. ఈ విషయమై ఒక పారిశ్రామిక వివాదం ఉత్పన్నం అయింది. హైదరాబాదులోని ప్రాంతీయ కార్మిక వ్యవహారాల కమీషనర్ ఈ విషయమ సం పరిశీలన ప్రారంభించి ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించారు. అగ్నిగుండాల ప్రాజెక్టు ఉద్యోగులసంఘం ప్రాజెక్టు ఖర్చుతగ్గింపు కిరువైపుల పెంచాలనీ, ఇంకా ఇతర సమస్యలు కల్పించాలనీ కోరింది. సంప దింపుల మూలంగా సామరస్యపూర్వకమైన పరిష్కారం పొందినదంవల్ల ఈ పథకం అమలు జరుగుతున్న ప్రాంతంలో పనిచేస్తున్న మమూలు 840మంది కార్మికులకు లాభముచేకూరుతుంది. ప్రాజెక్టు భత్యం లేదా సాధారణ భత్యం క్రింద 19 రూపాయల నుండి 45 రూపాయలవరకు, సుమారు 90 మంది ఉద్యోగులకు కరువుభత్యం క్రింద వారి జీతాన్నిబట్టి నెలకు 42 రూపాయల వరకు అదనంగా చెల్లిస్తారు. ఈ సందర్భంలో ఉద్యోగుల సంఘం, మరొకవంక యాజమాన్యం పారిశ్రామిక వివాదాం చట్టంక్రింద అనుసరించవలసిన విధానాలకు లోబడి ఉండడానికి అంగీకరించాయి. ప్రాంతీయ కార్మికవ్యవహారాల కమీషనర్ ఈ వ్యవహారంలో కల్పించుకుని ఇలా పరిష్కారం సాధించడంవల్ల పనికి అంతరాయం కలగకుండానూ, ఉత్పత్తి కుటుంబకుండానూ నివారించడానికి అవకాశం కలిగింది.

20 పారిశ్రామిక సంస్థలకు లైసెన్సులు

న్యూఢిల్లీ, మే 28

1974 ఫిబ్రవరి 25 తేదీలో అంతమైన వారంలో 20 పారిశ్రామిక సంస్థలకు లైసెన్సులు జారీచేశారు. సంకదార, పాలవాడి మొదలైన నాటి తయారీ నిమిత్తం ఈ లైసెన్సులు ఇచ్చారు.

ఇదేవారంలో 29 అనుమతి పత్రాలను కూడా జారీచేశారు. పోర్టల్యాండ్ సిమెంటు, దాదాపుగా మొదలైన వాటిని తయారు చేసేందుకు ఈ అనుమతి పత్రాలు ఇచ్చారు. సమీక్షావారంలో మూడు పారిశ్రామిక సంస్థలపేరలో మార్పులు జరిగాయి.

సాగర పరిశోధనా కేంద్రానికి విశాఖవద్ద స్థలపరిశీలన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, మే 28

సముద్ర సంపద పై పరిశోధనకు అలలేరువద్ద ఒక ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ జాతీయసంస్థ గెలాన్ని నిరయాన్ని పునస్కరించుకొని అధికారుల బృందం మొన్న భీమునిపట్నం సమీపాన కొన్ని స్థలాలను పరిశీలించింది.

ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి యూనివర్సిటీ కందఎకరాల సం అవసరమవుతుందని అధికారులు చెప్పారు.

ప్రస్తుత స్థాయిలో ధరల స్థిరీకరణకు సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, మే 28

ఇటీవల వివరీతంగా పెరుగుతూవోయిన జీవితావసర వస్తువుల ధరలు తగ్గేఅవకాశం లేదనీ, అయితే ప్రస్తుత స్థాయిలో వాటిని స్థిరీకరించడానికి చర్యలు గెకొనాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ జి. మురహరిరావు ఇక్కడ తెలిపారు.

ఒకస్థాయిలో ధరలు స్థిరీకరించడానికి సరిదేశంలో గట్టిగా కృషి జరగక పోవడం దురదృష్టకరమని ఆయన చెప్పారు.

కర్ణాటక ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయం

బెంగుళూరు, మే 28 (పి.టి.ఐ)

గంగావతి నియోజకవర్గం నుండి కర్ణాటక విధానసభకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి హెచ్. జి. రాములు 12,150 వోట్ల మెజారిటీలో నిన్న విజయం సాధించారు.

కొత్తపేట కౌండిన్య గ్రంథాలయ నిర్వాహకులు

హైదరాబాద్, మే 28

హైదరాబాద్ తూర్పుజిల్లాలోని కొత్తపేటలోగల కౌండిన్య గ్రంథాలయ నిర్వహణ సంఘానికి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: శ్రీ నిమ్మల అప్పలగాడు, ఉపాధ్యక్షుడు: శ్రీ వజ్రేశంగయ్య, కార్యదర్శి: శ్రీ ఎమ్ జగన్నాథం, కోశాధికారి: నర్సయ్య.

ఆకాశవాణి
గురువారం 30-5-1974

హైదరాబాద్-ఎ

వ్యాసారము 1

ఉ: 6.00 వందే మాతరం, 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పొలం పనులు 7.02 కార్యక్రమ వివరణ 7-15 సంస్కృత పఠనయం 7.30 లలిత సంగీతం 7.40 ప్రాంతీయ వార్తలు 7.45 సంగీత సుధ 8.20 ఎన్ రంగస్వామినాదస్వరం 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వ్యాసారము 2

మ: 12.05 సంగీత సుధ 12-30 హిందీపాఠము 12-40 కార్యక్రమ వివరణ 1.10 చిత్రసీమ 1.30 గ్రామలక్ష్మి 1.59 వాతావరణ సూచన, 2-10 ప్రసార సమాప్తి.

వ్యాసారము 3

సా: 5.30 ఎమ్. అంజని 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు 6.25 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామసీమలు 6.50 పద్యసమాదారం 6.55 మాటామంతి 7.15 ఇల్లూ వాకిలి 7.45 చిత్రసీమ 8.00 ప్రసంగం 9.15 లలిత సంగీతం 8.30 పిల్లలకు వల్సే వాద్యాలు, వాటి నిర్వహణ: ప్రసంగం 8.45 జానపద గేయాలు 9.15 తాళవాద్య కచేరీ 9.30 సంస్కృత నాటిక 10.00 ఎమ్. అంజని 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

వ్యాసారము 1

ఉ: 5.30 వందే మాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వరాలా తేరేనామ యువవాణి: 7.02 కార్యక్రమావళి 7.05 లలిత సంగీతం 7.20 ప్రసంగం (ఉర్దూ) 7.30 పిల్లగానే 7.50 యూనివర్సిటీకి తల్పాలేయి 8.10 చిత్ర సీమ 9.00 నజీర్ అహమ్మద్‌ఖాన్, గిరిజా దేవి 9.30 ప్రసార సమాప్తి.

వ్యాసారము 2

మ: 1.40 భావసంగీత్ 2.00 పిల్లగానే 2.20 పిల్లగానే 2.30 ప్రభాతకలే 2.50 సుగం సంగీత్ 3.02 ప్రసార సమాప్తి.

వ్యాసారము 3

సా: యువవాణి 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 అస్కి పసంద్ 7.02 కార్యక్రమావళి 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 పలెవటు 7.50 వార్తాలహరి 8.02 కార్యక్రమ వివరణ 8.05 భజనలు 8.25 వాద్యవైవిధ్య 8.35 సుగం సంగీత్ 9.00 ప్రభాతకలే 9.30 వైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

ప్రతి సీజనుకు క్రొత్త రకాల
చీరెలు!
సహజమగు అందమైన ప్రింటులలో మేలైన వస్త్రాలకు పెట్టింది పేరు,
ఇంకా ప్రముఖ మిల్లుల
సూటింగులు మరియు షర్టింగులు!
మదూరి అండ్ మొలుగు
(గద్వాల దుకాణము)
జనరల్ బజార్-సికింద్రాబాదు, ఫోను: 72896

ఎన్నో వేలమంది స్వదేశీయులు వారి నిలవలను మీ వ్యాపారములో పెట్టుబడి పెడితే, వారు నమ్మకముతో పెట్టేరనే అనాలి.



చాల కాలము క్రితము మాట... టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ ప్రారంభమయినపుడు జరిగినది. వేలమంది ప్రజలు "కొందరు కూర్చుందుకు ముక్కాలి పీటలు మరియు తిండికి తినుబండారాలు పుచ్చుకొని" టాటా ఆఫీసు బయట, క్రొత్త కంపెనీలో షేర్లు కొనడానికి చీమల బారుల్లా నిలపడ్డారు.
గొప్ప అనక బీద అనక అందరూ డబ్బు పెట్టేరు.
ఒక్క మూడు వారాల్లో, ఎనిమిది వేలమంది వరకు 230 లక్షల రూపాయలు క్రొత్త పరిశ్రమలో పెట్టుబడి పెట్టిన యీ కృషి ఫలితాన్ని గురించి జె.ఆర్.డి టాటా గర్వముగా యిలా వ్రాసేరు... "అది పూర్తిగా స్వదేశీ సంస్థ, స్వదేశీ డబ్బుతో, స్వదేశీ నిపుణులతో, నిర్వహింపబడింది."
అది 1907 సం॥ నాటి సంగతి. నేడు, టాటా స్టీల్‌వద్ద అదే ఉత్సాహము కనపడుతుంది. అంతేకాదు. దెబ్బది ఐదు వేలమంది భారతీయులు టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో షేర్లను కలిగి ఉన్నారన్న గర్వ కారణము అలాగే ఉంది. ఒక విధముగా యిప్పుడు అది టాటా సంప్రదాయము అయింది.

టాటా స్టీల్